



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును





కె. అబెద్నేగో(రాజు బాబు ) : 9985998066
సిహెచ్. సురేష్ : 9959996243
RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 185 తూర్పుగోదావరి జిల్లా ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 28 మార్చి 2026 పేజీలు : 12 వెల : 2/-

## ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని

# అమరావతే..



- మనసా వాచా కర్మణా మద్దతు
- గత ప్రభుత్వం అమరావతిలో యుద్ధ వాతావరణం సృష్టించింది
- భూములు ఇచ్చిన రైతులను హింసించింది
- రాజధానిగా అమరావతే ఉండాలని కూటమి కట్టాం
- రాష్ట్రానికి హాని చేసేవాళ్ళు మళ్లీ రారు
- మనమంతా ఒకటే నేల..ఒకటే భాష.. ఒకటే జాతిగా ముందుకెళ్లాలి
- రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించింది
- సరైన ప్రణాళిక లేకుండా విభజించారు
- రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అకుంఠిత దీక్షతో పని చేస్తున్నారు
- అమరావతి ప్రపంచ శక్తిగా, ప్రజా రాజధాని రూపుదిద్దుకుంటోంది
- అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై అసెంబ్లీలో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేన'ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇష్టపూర్వకంగా ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, యుద్ధ వాతావరణం సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందని, రాజధాని కోసం భూములిచ్చిన రైతులను మిగతా .. 2లో..

### యుద్ధ సవాళ్లను

## ధీటుగా ఎదుర్కొంటున్నాం

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని నొయిడాలో పూర్తయిన అంతర్జాతీయ విమానాశ్రయం తొలి దశను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ మిగతా .. 2లో..

### కులాలు, మతాల మధ్య

## చిచ్చుపెడితే సహించబోం

**తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి**



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణ రాజుపై దాడియత్నాన్ని తితిదే పాలక మండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఖండించారు. కొన్ని దుష్టశక్తులు ఆకివీడులో అరాచకం సృష్టించేందుకు యత్నిస్తున్నాయని, అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. తిరుపతి మిగతా .. 2లో..

### శాంతి కావాలంటే..

## మేం చెప్పినట్లు వినాలి

**గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక**



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తమ పొరుగు దేశాలకు హెచ్చరికలు చేశారు. గల్ఫ్ దేశాల్లో దాడులు ఆగాలన్నా.. శాంతి, అభివృద్ధి నెలకొనాలన్నా తాము చెప్పినట్లు వినాలన్నారు. ఆయా దేశాల గగనతలాలను వినియోగించుకొని శత్రువులు తమపై దాడి చేస్తున్నారన్నారు. తమ గగనతలాలను వినియోగించుకోవడానికి అమెరికా, మిగతా .. 2లో..

## నిడదవోలు సమగ్రాభివృద్ధే లక్ష్యం

- రూ.2.18 కోట్లతో కాల్దరి గ్రామ అభివృద్ధికి కృషి చేశామని వెల్లడి
- ఉండ్రాజవరం మండలం కాల్దరిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిడదవోలు సమగ్రాభివృద్ధే తన లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దరిలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాల్దరిలో స్వర్ణ గ్రామ సచివాలయ భవనాన్ని, చిల్డ్రన్స్ పార్క్‌ను, అంతర్గత సీసీ రోడ్లను, డ్రైన్లను, మినీ గోకులం షెడ్డును ప్రారంభించారు. గ్రామంలో పర్యటించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం అచ్చిపాలెం గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. గ్రామస్థులను మంత్రి దుర్గేష్ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కాల్దరిలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్థానిక ఇందిరమ్మ కాలనీలో రూ. 13 లక్షలతో డ్రైన్లు, రూ. 29.50 లక్షలతో మిగతా .. 2లో..

### చిత్తూరు జిల్లాలో

## రోడ్డు ప్రమాదం

**ముగ్గురు వరంగల్ వాసుల మృతి**



**బంగారుపాళ్యం, విశ్వం వాయిస్ న్యూస్ :** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తిరుపతి - బెంగళూరు జాతీయ రహదారిపై శేషాపురం వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనక నుంచి కారు ఢీకొంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతులను వరంగల్‌కు చెందిన మిగతా .. 2లో..

### అమరావతికి చట్టబద్ధతతో

## భావితరాలకు భరోసా

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 33 వేల ఎకరాలు సేకరించడం చరిత్రలో మొట్టమొదటిసారన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. అమరావతికి స్వాగతిస్తున్నానని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని మభ్యపెట్టి, అధికార గర్వంతో మూడు ముక్కలాట ఆడుతూ ప్రజలను భయభ్రాంతులకు, గందరగోళాలకు గురిచేశారని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధతకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ మిగతా .. 2లో..

### నేడు మాజీ ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర

## 60వ జయంతి



**తెనాలి, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతి కార్యక్రమం ఆదివారం తెనాలిలో నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అభిమానులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉమేష్ చంద్ర గురించి ప్రముఖులు రాసిన వ్యాసాల సంపుటితో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించ నున్నారు. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన మిగతా .. 2లో..

### రాజధానిగా అమరావతి సాధన

## తెలుగు జాతి ఆత్మగౌరవం

- త్యాగాల నుంచి విజయం వరకు...అమరావతి కోసం పోరాటానికి ఫలితం
- అమరావతి మీద నమ్మకం గెలిచింది...అపోహలు కూలిపోయాయి
- తెలుగు జాతి గర్వం నిలబెట్టిన సీఎం చంద్రబాబు
- ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ధత తీర్మానంపై మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతిని రాజధానిగా స్థాపించడం తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ధ తీర్మానం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నో మార్పులు జరిగినప్పటికీ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన రాజధాని నిర్మాణం అవసరమని మిగతా .. 2లో..

### బెంగాల్ టీఎంసీ ప్రభుత్వంపై

## అమిత్ షా 'ఛార్జ్‌షీట్'



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. టీఎంసీ (ఎవీజ) ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేంద్ర మంత్రి అమిత్ షా 'ఛార్జ్‌షీట్' విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతి మయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బెంగాల్‌లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని..శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. టీఎంసీ ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల సిలిగుడి మిగతా .. 2లో..

### పాకిస్థాన్..

## ఉగ్ర సంస్థలకు అడ్డానే

**అమెరికా నివేదిక**



**విశ్వం వాయిస్ న్యూస్ :** పాకిస్థాన్ ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదానికి కేంద్ర బిందువుగా ఉందని అనేక అంతర్జాతీయ నివేదికలు చెబుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా చట్టసభలకు సంబంధించిన ఓ పరిశోధనా నివేదిక కూడా ఇదే అంశాన్ని మరోసారి స్పష్టం చేసింది. ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ ఇంకా ఆశ్రయం కలిపిస్తోందని, భారత్‌నూ లక్ష్యంగా చేసుకొని కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉందని పేర్కొంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాద, ఇతర మిలిటెంట్ గ్రూపులకు మిగతా .. 2లో..

## డీఎంకే - కాంగ్రెస్ సీట్లు ఫిక్స్..

**స్టాలిన్ పోటీ ఎక్కడినుంచంటే..?**



**విశ్వం వాయిస్ న్యూస్ :** తమిళనాడులో అధికార డీఎంకే, కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. మొత్తం 234 స్థానాల్లో మిత్ర పక్షాలకు 70 సీట్లు ఇచ్చి..మిగతా 164 స్థానాల్లో డీఎంకే బరిలోకి దిగుతోంది. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం)కు 28 సీట్లు మిగతా .. 2లో..

## మొజ్తాబా ఖమేనీ కూడా చనిపోయే ఉంటాడు : ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీని ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ నాయకత్వం మొత్తాన్ని తుడిచిపెట్టామని, మొజ్తాబా చనిపోయే ఉంటారంటూ మియామిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. "ఇరాన్ అత్యున్నత నాయకత్వం, మిలిటరీ శక్తి ధ్వంసమైంది. వారి నాయకులు చనిపోయారు. వారికి ఇప్పుడు సుప్రీం లీడరే లేరు. ఆయన చనిపోయారు. ఆయన నుంచి ఎలాంటి ప్రకటనలు రావట్లేదు కాబట్టి.. ఆయన చనిపోయి ఉండాలి, లేకపోతే ఆయన పరిస్థితి విషమంగానైనా ఉండాలి" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో సుప్రీం నేతగా ఎన్నికైన మొజ్తాబా పేరిట మిగతా .. 2లో..

# ఎడిటర్ వాయిస్

## బీజేపీలోకి విజయసాయి.. మాధవ్ ఫుల్ క్లారిటీ!

ఏపీలో వైసీపీతో బీజేపీకి ఎలాంటి లోపాయికారీ స్నేహం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. వైసీపీని తాము రాజకీయ ప్రత్యర్థిగానే చూస్తామని అన్నారు. ఒక ప్రముఖ తెలుగు చానల్ కిచ్చిన ఇంటర్వ్యూలో మాధవ్ మాట్లాడుతూ అనేక విషయాలను పంచుకున్నారు. జగన్ మీద ఉన్న కేసులు అన్నీ విచారణ దశలో ఉన్నాయని కాపాడాల్సిన అవసరం బీజేపీకి లేదని ఆయన అన్నారు. బీజేపీ వైసీపీ అరాచక పాలనను వ్యతిరేకిస్తూ వచ్చిందని గుర్తు చేశారు. ఏపీలో టీడీపీ జనసేన బీజేపీల నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బలంగా ఉందని అన్నారు.

**విజయసాయి విషయంలో :** వైసీపీ నుంచి బయటకు వచ్చిన విజయసాయిరెడ్డి బీజేపీలోకి చేరేందుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు. ఆయన వ్యవసాయం చేసుకుంటాను అని చెప్పారని గుర్తు చేశారు. వైసీపీలో ఆయనకు అన్యాయం జరిగిందని చెప్పారని అన్నారు. విజయసాయిరెడ్డి వస్తాను అంటే తాము చేర్చుకోవడానికి కూటమి పార్టీలతో చర్చించాల్సి ఉంటుందని అన్నారు. కూటమి పార్టీలు అన్నీ కలసి ఆలోచించిన మీదటనే విజయసాయిరెడ్డి లాంటి నేతల చేరిక విషయంలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఎందుకంటే గతంలో ఆయన వైసీపీ నేతగా గీత దాటి వ్యవహరించిన ఉదంతాలు ఉన్నాయని చెప్పారు.

**బీజేపీ ఎదుగుతుంది :** ఏపీలో బీజేపీ ఎదుగుతోందని మాధవ్ అన్నారు. దానికి తగిన రాజకీయ వాతావరణం ఉందని చెప్పారు. తాము కూటమిలో భాగస్వామిగా ఉంటూనే గ్రాస్ రూట్ లెవెల్ నుంచి మా బలం పెంచుకుంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అన్ని నిర్ణయాలు కలసి కూర్చుకుని తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తామని ఆ వెసులుబాటు తమకు ఉందని అన్నారు. ఏపీలో మంచి పాలన సాగాలని తాము కోరుకుంటున్నామని కేంద్రంలో నరేంద్ర మోడీ ఏపీలో చంద్రబాబుల నాయకత్వంలో డబుల్ ఇంజన్ పాలన సాగుతోంది అని మాధవ్ చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని బాగా పెంచుకుంటుందని అన్నారు.

**అసంతృప్తి సహజం :** కూటమి పార్టీలలో ఉన్న నేతలలో చిన్న అభిప్రాయ భేదాలు సహజం అని మాధవ్ అన్నారు. అయితే అవి పార్టీ వేదికల మీదనే చర్చించి సజావుగా పరిష్కారం కనుగొంటామని అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కమ్మగా పాలన ఉందని చేసిన వ్యాఖ్యల మీద తానుగా వివరణ ఇచ్చారని గుర్తు చేశారు. మూడు పార్టీలు ఉన్నపుడు అందరికీ అన్నీ జరుగుతాయని లేదని ఒక కుటుంబంలోనే అసంతృప్తి ఉంటుందని మాధవ్ అన్నారు. ఏపీ ఈ రోజున దేశంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని గుర్తు చేశారు. దానికి మోడీ బాబు జోడీయే కారణం అన్నారు.

**హిందూత్వ అస్త్రం కాదు :** హిందూత్వను బీజేపీ నమ్ముతోందని అయితే అది రాజకీయ అస్త్రం కాదని ఆయన చెప్పారు. సనాతన ధర్మం గురించి జనసేన అధినేత పవన్ మాట్లాడిన తీరు బాగుందని తాము మొదటి నుంచి ఈ విషయాలు మాట్లాడినా పవన్ ఒక సెలిబ్రిటీ కాబట్టి ఆయన మాటలకు ఎక్కువ ఫోకస్ వచ్చిందని అన్నారు. హిందూత్వ అజెండా అంటూ లేదని భారత దేశంలో అంతా కలసి ఉండాలన్నదే బీజేపీ విధానం అని మాధవ్ చెప్పారు. తిరుమల తిరుపతి లడ్డూ విషయంలో బీజేపీ సైలెంట్ గా లేదని అదే సమయంలో లడ్డూ అపవిత్రం అయింది అన్న దాని మీద బీజేపీ గట్టిగా గళమెత్తిందని మాధవ్ చెప్పారు. ఏపీలో అమరావతి రాజధానికి బీజేపీ మద్దతుగా ఉందని పోలవరం ప్రాజెక్ట్ ని పూర్తి చేసే బాధ్యత కేంద్రం తీసుకుందని చెప్పారు. ఏపీ కొత్త రాష్ట్రంగా ఉందని కేంద్రం ఈ విషయంలో అన్ని విధాలుగా ఆదుకుంటోందని మాధవ్ చెప్పారు. చంద్రబాబు అనుభవం కూడా దానికి ఉపయోగపడుతోందని అన్నారు. ఏపీలో బీజేపీకి రానున్న కాలంలో మంచి రోజులు వస్తాయని ఆయన చెప్పుకొచ్చారు. తమ సత్తాను బట్టి వచ్చే ఎన్నికల్లో సీట్లను కోరుతామని అన్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## సెలవివ్వడం లేదని తగలబెట్టేశాడు



### పైపులు కాల్చేసింది కాపలాదారే..

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజధాని ప్రాంతం రాయపూడి సమీపంలో మేఘా ఇంజినీరింగ్ క్యాంపులో పైపుల దహనం కేసు కొలిక్కి వచ్చింది. దొండపాడుకు చెందిన కాపలాదారు రాము.. సెలవు అడిగినా ఇవ్వలేదని సూపర్‌వైజర్‌పై అసహనం, పని ఒత్తిడి తట్టుకోలేక నిప్పు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఏదైనా ఘటన జరిగితే అదనంగా సిబ్బందిని నియమిస్తారన్న ఉద్దేశంతో నిప్పు పెట్టాడని, కొంత కాలిన తర్వాత ఆర్పేయాలని ప్రయత్నించి విఫలమైన తర్వాతే సమాచారం ఇచ్చాడని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మూడురోజులుగా అతడిని వివిధ కోణాల్లో విచారించారు. రాము సెల్‌ఫోన్ కాల్‌డేటా పరిశీలించి కుట్ర కోణంపైనా ఆరా తీశారు.

**ఏం జరిగిందంటే..**

రాయపూడి సమీపంలో మేఘా ఇంజినీరింగ్ కంపెనీ పైపులు, సామగ్రి నిల్వ చేసింది. కాపలాగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించింది. ఘటనకు రెండురోజుల ముందు తమ బంధువు ఒకరు చనిపోతే సెలవు కావాలని సెక్యూరిటీ గార్డు రాము అడిగినా సూపర్‌వైజర్ ఇవ్వలేదు. ఈ నెల 23న ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అతను విధుల్లో ఉన్నాడు. ఉదయం, మధ్యాహ్నం విధుల విషయమై సూపర్‌వైజర్, రాము మధ్య వాదన జరిగింది. సాయంత్రం 5.30 గంటలకు రాయపూడిలో ఉన్న కార్యాలయానికి వెళ్లి రాము సంతకం చేశాక.. రాత్రి కూడా విధుల్లో ఉండాలని చెప్పడంతో అక్కడున్న సెక్యూరిటీ గార్డుతో గొడవపడి క్యాంపు వద్దకు వచ్చాడు. జనరేటర్‌లోని డీజిల్‌ను ఒక సీసాలో నింపి దగ్గర పెట్టుకున్నాడు. రాత్రి 9.30 గంటల సమయంలో రౌండ్స్ తిరుగుతూ కార్మికుల బ్యారక్‌ల వద్దకెళ్లాడు. అనంతరం డీజిల్, ఎండుగడ్డితో కలిపి పైపులకు నిప్పు పెట్టాడు. రాత్రి 10.20 గంటలకు అంతా బాగున్నట్లు ఫొటో తీసి సూపర్‌వైజర్‌కు పంపించాడు. పైపులు కొంత కాలిన తర్వాత మంటను ఆర్పేసి ఘటన జరిగిందని చెబితే సిబ్బందిని పెంచుతారని, తద్వారా తనపై ఒత్తిడి తగ్గుతుందని, సెలవులు ఇస్తారని భావించాడు. అక్కడే ఉన్న కార్బన్‌డయాక్సైడ్ సిలిండర్‌తో మంటలు ఆర్పడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. రాత్రి 10.35 గంటలకు పైపులకు నిప్పంటుకుని మంటలు వచ్చాయని మరో ఫొటో సూపర్‌వైజర్‌కు పంపించాడు. కాపలాదారు రాము తొలుత పంపిన ఫొటోను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తే కొంత వెలుగు ఉన్నట్లు గుర్తించారు. దీని ఆధారంగా దర్యాప్తు చేయగా రాము నిజం అంగీకరించినట్లు సమాచారం.

## 'ఉగ్ర' వలలో చిక్కి.. కటకటాల వెనక్కి

**దేశవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో ఆరుగురి అరెస్టు**

**ఐదుగురిని విజయవాడలో న్యాయాధికారి ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు**

**నిందితులకు ఏప్రిల్ 6 వరకు రిమాండ్**

**సమయం మించిపోవడంతో హోమ్‌కు మైనర్ తరలింపు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అందరివీ నిరుపేద కుటుంబాలు..యువతకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసే విదేశీ హ్యాండర్ల గాలానికి వారు చిక్కారు. సామాజిక మాధ్యమాల్లో ఉగ్రవాద సంస్థల కంటెంట్‌ను వ్యాప్తి చేస్తూ చట్టం ముందు నిందితులుగా నిలబడ్డారు. బిహార్‌కు చెందిన మైనర్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడిన బాలుడికి.. విదేశీ హ్యాండ్లర్ గేమ్స్ ఆడేందుకు డబ్బులు చెల్లించేవాడు. ఇలా తీవ్రవాదుల గుప్పిట్లోకి ఆ బాలుడు వెళ్లిపోయాడు. దిల్లీకి చెందిన లక్కీ అహ్మద్.. పదో తరగతి వరకు చదివి ఆపేశాడు. తండ్రి పెయింటర్‌గా పనిచేస్తుంటాడు. అడపాదడపా తండ్రికి సాయంగా వెళ్లేవాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఉగ్రవాద భావజాలానికి ఆకర్షితుడై సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ పోస్టులు పెట్టేవాడు. ఇలా వీరంతా దారితప్పి కటకటాలపాలయ్యారు. శుక్రవారం మొత్తం ఆరుగురిని వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు తీసుకొచ్చారు. దీంతో ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చిన మొత్తం 12 మందిని అరెస్టు చేశారు.

**ఐదుగురు నిందితులకు రిమాండ్...**

లక్కీ అహ్మద్ - దిల్లీ (ఏ7), జిషాన్ అబ్దుల్ మజీద్ - జోథ్‌పుర్ (ఏ9), మీర్ ఆసిఫ్ అలీ - పశ్చిమ బెంగాల్ (ఏ10), షారుఖ్ ఖాన్ - మహారాష్ట్ర (ఏ12), ఫయాజ్ ఉర్ రెహమాన్ - మహారాష్ట్ర (ఏ13)ను విచారణ అనంతరం ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించారు. తర్వాత సీఎంఎం కోర్టు న్యాయాధికారి బెజవాడ రాధారాణి ఇంటి వద్ద హాజరుపరిచారు. ఏప్రిల్ 6వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ జడ్జి ఉత్తర్వులిచ్చారు. అనంతరం వీరిని రాజమహేంద్రవరం కారాగారానికి తరలించారు.

**మైనర్‌ను నేడు హాజరుపరచాలని ఆదేశం**

తాజాగా అరెస్టు అయిన ఆరుగురిలో ఓ మైనర్ (16) ఉన్నాడు. బాలుడిని వైద్య పరీక్షల అనంతరం శుక్రవారం న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. చట్టప్రకారం మైనర్లను సాయంత్రం 5 గంటలలోపే కోర్టులో ప్రవేశపెట్టాలి. బాలుడిని హోమ్‌లో ఉంచి..శనివారం కోర్టుకు తీసుకురమ్మని న్యాయాధికారి ఆదేశించారు. దీంతో మైనర్‌ను పోలీసులు హోమ్‌కు తరలించారు.

**నిందితుల కస్టడీకి పిటిషన్**

ఇప్పటికే అరెస్టు అయి.. రిమాండ్‌లో ఉన్న ఐదుగురు నిందితుల కోసం పోలీసులు కస్టడీ పిటిషన్ వేశారు. మహ్మద్ రహంతుల్లా షరీఫ్ (ఏ1), మహ్మద్ డానిష్ (ఏ2), మీర్జా సొహైల్ బేగ్ (ఏ3), సైదా బేగం (ఏ5), అబ్దుల్ సలామ్ (ఏ11)లను కుట్రకు సంబంధించి మరింత లోతుగా విచారించాల్సి ఉందని, ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు.

## భార్య కళ్లెదుటే రైలు ఢీకొని భర్త దుర్మరణం



**డోర్నకల్, విశ్వం వాయిస్ న్యూస్ :** మలి వయసులోనూ పిల్లలకి భారం కాకూడదని భావించి.. కూలి పనుల కోసం వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి వచ్చారా వృద్ధ దంపతులు. కాసిన్ని కాసులు పోగేసుకొని సొంత ఊరికి బయల్దేరారు. అంతలోనే మృత్యుదేవత రైలు రూపంలో ఎదురొచ్చి భార్య చూస్తుండగానే భర్తను బలిగొంది. దిక్కుతోచక రైల్వేస్టేషన్‌లోనే రోదిస్తూ ఉండిపోయిందా ఇల్లాలు. ఈ హృదయవిదారక ఘటన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా ఛామోర్షీ పట్టణ శివారులోని సోమన్‌పూర్ వాసి శాంరావు పర్‌దేశీ మాడవి (68) భార్య ప్రమీలాబాయితో కలిసి 3 నెలల కిందట మిర్చి ఏరడం కోసం ఖమ్మం జిల్లా కారేపల్లి శివారు తండాకు వచ్చారు. పనులు ముగించుకొని స్వస్థలానికి వెళ్లేందుకు శుక్రవారం డోర్నకల్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. తాము ఎక్కాల్సిన రైలు నాలుగో నంబరు ప్లాట్‌ఫాంపై వస్తున్నట్లు ప్రకటన వినిపించడంతో.. రెండో నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న దంపతులు పట్టాలు దాటేందుకు ప్రయత్నించారు. ఈలోగా ఓ ఎక్స్‌ప్రెస్ రైలు వేగంగా వచ్చింది. ప్రమీలాబాయి సురక్షితంగా పట్టాలు దాటగా.. శాంరావును రైలు ఢీకొని శరీరం ఛిద్రమైంది. కళ్లెదుటే భర్త మృతి చెందడంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది. కుటుంబ సభ్యులకు తెలియజేద్దామంటే భర్త జేబులోని సెల్‌ఫోన్ కూడా ట్రాక్‌పై పడి ధ్వంసమైంది. కనీసం తమకు పని ఇప్పించిన రైతు నంబరు కూడా తెలియని స్థితిలో ఆమె రోదనలు మిన్నంటాయి. ఖమ్మం పట్టణానికి చెందిన అన్నం ఫౌండేషన్ వలంటీర్లు.. శాంరావు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కబడ్డీ ఆడుతూ కుప్పకూలిన యువకుడు

**విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీరామనవమి రోజున కర్నూలు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పండుగ సందర్భంగా పత్తికొండ మండలం అటికెలగుండు గ్రామంలో శుక్రవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వంశీకృష్ణ(20) ఈ పోటీల్లో పాల్గొన్నారు. సహచరులతో కలిసి కబడ్డీ ఆడుతుండగా గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని పత్తికొండ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తమ ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందటంతో తల్లిదండ్రులు రామాంజనమ్మ, లక్ష్మన్న గుండెలవిసేలా విలపించారు.

## మ్యూల్ ఖాతాలు సృష్టించిన 13 మంది అరెస్టు

**రూ.138 కోట్ల లావాదేవీలను గుర్తించిన పోలీసులు**




**కరీంనగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** సైబర్ నేరగాళ్లకు సహకరించేందుకు మ్యూల్ ఖాతాలను సృష్టించి, ఉపయోగించిన 13 మందిని శుక్రవారం కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు అరెస్టు చేశారు. 'ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0'లో భాగంగా సైబర్ నేరాల గుట్టు రట్టు చేశారు. మ్యూల్ ఖాతాల ద్వారా రూ.138 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. కరీంనగర్ సీపీ గౌష్ ఆలం తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్ (ఆర్‌బీఎల్)లో కొందరు అమాయకుల పేరిట ఖాతాలను సృష్టించారు. జగిత్యాల జిల్లా వెల్గటూరుకు చెందిన బండారి సాయిరామ్ ఏడుగురితో ఖాతాలను తెరిపించాడు. నిందితులు సైబర్ మోసాలకు సంబంధించిన డబ్బును ఈ ఖాతాల్లోకి మళ్లించారు. వీటినుంచి వేరే ఎకౌంట్‌లకు బదిలీ చేశారు. ఇలా చేసినందుకు ఖాతాదారులకు కమీషన్ ఇచ్చినట్లు తేలింది. కొందరు బ్యాంకు సిబ్బంది సహకారంతో లావాదేవీలను నిర్వహించినట్లు గుర్తించి ప్రధాన నిందితుడు సాయిరామ్‌తో పాటు బ్యాంకు మేనేజర్ కల్యాణ్, క్యాషియర్ అయేషా బేగం, అనుమాండ్ల రంజిత్, అలిగేటి మల్లేశం, బోగ రాకేశ్, అల్లె సత్యం..; రామడుగు మండలం వెదిరెకు చెందిన బండి ప్రణయ్, ఖాతాదారులైన విభూది రామ్‌కుమార్, నాతర్ల శ్రీనివాస్, కర్రె రాజు, కల్లెడ మహేందర్, కొండ్ర నరహరిలను అరెస్ట్ చేశారు. మరో 11 మంది పరారీలో ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో కొంత డబ్బును ఓ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ ఒక గేమింగ్ ప్లాట్‌ఫామ్‌కు వినియోగించినట్లు సమాచారం.

# కిడ్స్ వాయిస్

## అంతా ప్లాస్టిక్కే..



ఫ్రెండ్స్.. ఇప్పుడు మీకో టాస్క్. ఒకసారి మీ స్కూలు బ్యాగ్‌లో ఎన్ని ప్లాస్టిక్ ఐటమ్స్ ఉన్నాయో లెక్క పెట్టండి. లెక్క చూశాక అమ్మో అనిపిస్తుంది కదూ. ఇంట్లో ఉన్న వస్తువుల్ని కూడా లెక్కిస్తే కళ్లు తేలేయాల్సిందే. మనం వాడే పెన్ను మొదలు లంచ్‌బాక్సుదాకా అంతా ప్లాస్టిక్కే. అవును, మనకు తెలియకుండానే రోజూ బోలెడన్ని ప్లాస్టిక్ వస్తువులు వాడేస్తున్నాం. మన రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగంగా మారిపోయింది. మరి దాని గురించి తెలుసుకుందామా! మనం స్కూలులో క్లే వాడతాం కదా! దాంతో రకరకాల ఆకృతులు తయారు చేస్తాం. ప్లాస్టిక్ కూడా ఎలా కావాలంటే అలా తీర్చిదిద్దుకోవడానికి వీలుగా ఉండే పదార్థం. ప్లాస్టిక్‌ను వేడి చేసి, అది చల్లారే లోపు కావాల్సిన ఆకృతిలోకి మార్చుకోవచ్చు. ప్లాస్టిక్ కోసం శాస్త్రవేత్తలు చాలా రకాలుగా ప్రయత్నించారు. కాలక్రమంలో రకరకాల ప్లాస్టిక్ పదార్థాలను గుర్తించారు. అప్పట్లో సహజసిద్ధ పదార్థాలైన కర్ర, మెటల్, తోలు వంటివి ఎక్కువగా లభించేవి. ఇలాంటి సింథటిక్ మెటీరియల్‌తో పెద్దగా ఉపయోగం కనిపించ లేదు. 1907లో లియో బేక్‌లాండ్ ఫెనోలిక్ ప్లాస్టిక్‌ను కనిపెట్టారు. భారీ పరిమాణాల్లో తయారు చేయడానికి వీలయ్యే పూర్తిస్థాయి సింథటిక్ మెటీరియల్ అదే. అప్పట్నుంచి పలువురు శాస్త్రవేత్తలు విభిన్న రకాల ప్లాస్టిక్‌లను కనిపెట్టారు. ఇప్పుడు దాదాపు 50కిపైగా రకాల ప్లాస్టిక్కులున్నాయి. ప్లాస్టిక్స్ తయారీలో క్రూడ్‌ఆయిల్ కీలక ముడి సరకు. కాకపోతే ఇది శిలాజ ఇంధనం. అంటే మన భూగోళంపై పరిమితంగా ఉన్న ఒక వనరు. ప్లాస్టిక్‌తో గత వందేళ్లలో ప్రపంచమే మారిపోయింది. ఎలాంటి రూపంలోకైనా మారగలగడం, దృఢంగా ఉండటం, తయారీ సులభం, చవక కావడం వంటి కారణాలతో ప్లాస్టిక్ వాడకం పెరిగింది. కాకపోతే, పర్యావరణానికి అది చేస్తున్న హానితోనే పెద్ద సమస్య. అందుకని, వాడేసిన ప్లాస్టిక్‌ను ఎక్కడ పడితే అక్కడ పారేయొద్దు, జాగ్రత్తగా ఉండాలి.

## టెక్ మేధావి.. మూడేళ్లకే కోడింగ్..

### ఆరేళ్లకే బెస్ట్ స్పీకర్‌గా రికార్డు

హలో ఫ్రెండ్స్..! ఈమధ్య ఏఐ గురించి మనం తరచూ ఏదో ఒకటి వింటూనే ఉన్నాం కదా! దానికి సంబంధించి జరిగిన ఓ కార్యక్రమంలో మనలాంటి ఓ నేస్తం.. ఏఐ అభివృద్ధి గురించి చాలా బాగా వివరించాడు. ఇంతకీ తనెవరంటే..ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన రణ్‌వీర్ సచ్‌దేవాకు ఎనిమిదేళ్లు. తనది మూడో తరగతి చదివే వయసే అయినా ఎంతో అనుభవమున్న కోడర్లు కూడా వివరించలేని విషయాలు అలవోకగా చెప్పేస్తున్నాడు. ఇటీవల దిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో ఏఐ అభివృద్ధినీ అలాగే భారత తత్వశాస్త్రాన్ని పోలుస్తూ దేవా మాట్లాడిన విధానం అక్కడున్న పెద్దవాళ్లందరినీ ఆకర్షించింది. ఆ సమిట్‌లో ప్రసంగించిన అతి చిన్న వయసు వ్యక్తి కూడా మన దేవానే! అంతేకాకుండా తను ఏఐకి సంబంధించిన కొన్ని విషయాలు మనలాంటి పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా 'ఆర్ యూ బోర్న్ విత్ ఏఐ' అనే పుస్తకాన్ని రాశాడు. మూడేళ్ల వయసులోనే అమ్మానాన్నల సాయంతో కోడింగ్ నేర్చుకోవడం ప్రారంభించాడు తను. అయిదేళ్లకు కోడింగ్ వన్ ఆన్ వన్ సెషన్‌లో పాల్గొని.. ఆపిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్ నుంచే ఆహ్వానం అందుకున్నాడు. 2022లో ఒక గ్లోబల్ రీడింగ్ ఛాలెంజ్‌లో పాల్గొని 'సూపర్ ప్రెజెంటర్'గా నిలిచి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఆరేళ్ల వయసులో టెక్నాలజీ, ఆవిష్కరణల గురించి టెడ్ఎక్స్ వేదిక మీద మాట్లాడి 'యంగెస్ట్ టెడ్ఎక్స్ స్పీకర్'గానూ



నిలిచాడు. అలాగే బెస్ట్ స్పీకర్‌గా 'ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకున్నాడు దేవా. మరో విషయం ఏంటంటే.. మార్స్ మీద అన్వేషణ కోసం ఒక నమూనా రాకెట్‌షిప్‌ను తయారు చేసి, దానికి నాసాకు సంబంధించిన జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీ నుంచి గుర్తింపు కూడా సాధించాడు. ప్రస్తుతం కొన్ని సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు దేవా. మరి మనమూ నచ్చిన అంశంలో పట్టు సాధించేలా కష్టపడదామా!

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 29 మార్చి 2026

www.viswamvoice.com




## రాజమండ్రిలో వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్ ఘనంగా ప్రారంభం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక జెండా పంజా రోడ్‌లో మోక్ష ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసి వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ను తూర్పు గోదావరి జిల్లా అడిషినల్ ఎస్పీ ఎల్.చెంచురెడ్డి శనివారం ప్రారంభించారు. మార్కెట్లోకి విడుదల కానున్న వి-70 ఎఫ్ ఇ నూతన వివో ఫోన్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చెంచురెడ్డికి వివో షోరూమ్ మేనేజర్ అంజి, జేసీఎం అంజిబాబు, సిటీ మేనేజర్ ప్రశాంత్ రావు తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విఓ ఎండి సౌరవ్, ఏపి హెడ్ హార్దిక్, సౌత్ హెడ్ జగదీష్ తదితరులతో కలిసి జ్యోతి వెలిగించి షోరూమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. షోరూమ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు వివో బృందం కృతజ్ఞతలు తెలిపారు. వివో ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పుడు ప్రతీ జిల్లాలో ఒక్కొక్క ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, తొలిసారిగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం జెండా పంజారోడ్‌లో ఈరోజు ప్రారంభించామన్నారు. వివో అన్ని రకాల హ్యాండ్ సెట్‌లతో పాటు యాక్సెసరీస్ కూడా ఇక్కడ లభ్యమవుతా యన్నారు. వివో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో కాకినాడ, అమలాపురంలో కూడా నూతన స్టోర్స్ ప్రారంభమవుతాయని తెలిపారు.

యాదవుల రామాలయంలో

## ఘనంగా శ్రీరాముడి కళ్యాణం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : శ్రీరామ నవమి సందర్భంగా ఇన్నిస్పేట యాదవుల రామాలయంలో సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి దేవాలయ ధర్మకర్త బోరా చక్రవర్తి పర్యవేక్షించగా ఆలయ గౌరవాధ్యక్షులు బర్ల నరసింహ మూర్తి కళ్యాణ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బోన శేషు, ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ బోర దుర్గాంజనేయరావు, ఉపాధ్యక్షులు మొల్లి వెంకటరమణ, శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నొడగల సుధా యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు జానా కేశవ,కమిటీ సభ్యులు బర్ల త్రినాథ్, ముక్కల కృష్ణ, తోరాల శ్రీనివాస్ యాదవ్, కడియాల సన్యాసిరావు, కోలా అప్పారావు, కోలా యేసు, వియ్యపు సతీష్, కోన నవీన్, బోరా స్వామి, ఆపైన బూరా ఉమా, బర్ల కళ్యాణ్, మరుకుర్తి గంగాధర్ యాదవ్, తపెమ్మనబోయిన రాజేష్, పడగల పెద్ద వెంకటేశులు, పడగల రాము, కొల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గ్యాస్ కష్టాలు పట్టించుకోరా..?

**బుక్ చేసి 15 రోజులైనా దొరకని గ్యాస్ - కమర్షియల్ గ్యాస్ లేక మూత పడ్డ హోటల్స్**

**ఉపాధి కోల్పోయిన కార్మికులు - బ్లాక్ మార్కెట్ అరికట్టి వినియోగదారులకు గ్యాస్ అందించాలి - సిపిఎం డిమాండ్**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలో గ్యాస్ కొరతను నివారించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ డిమాండ్. జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ పత్రిక ప్రకటనలలో మాత్రం గ్యాస్ కొరత లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రోజూ చెబుతున్నారని, కాని వాస్తవంలో జిల్లాలో ఉన్నటువంటి గ్యాస్ కంపెనీల ముందు ఉదయం 8 గంటల నుండి ప్రజలు లైన్ లో నిలబడి ఉంటున్నారని తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లాలలో గ్యాస్ కొరత లేదని అంటున్నారు. కాని నేటికీ గ్యాస్ బుక్ చేసుకుని 10నుండి 20 రోజులు అవుతున్న గాని గ్యాస్ డెలివరి జరగటం లేదు, సింగల్ గ్యాస్ బండ ఉన్నవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంతకుముందు గ్యాస్ బుక్ చేసుకున్న రెండు, మూడు రోజులకు వచ్చేది, కాని ఇప్పుడు రావడం లేదని దీనివల్ల చాలా ఇబ్బందిలు పడుతున్నారు. ఓ పక్కన కమర్షియల్ గ్యాస్ ఆపివెయ్యడం వల్ల హోటల్స్,కర్రీ పాయింట్లు మూతపడుతు న్నాయని అన్నారు. ఒకొక్క హోటల్‌లో పని చేసే 10 నుండి 30మంది కార్మికులు ఉపాధి కొల్పోయి రోడ్డునపడుతున్నారని అన్నారు. మూతపడిన హోటల్స్ లో పనిచేస్తున్న కార్మికులు పని లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, కమర్షియల్ గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన కోరారు. నగరంలో గ్యాస్ బ్లాక్ మార్కెట్లో లో ఒక గ్యాస్ సిలిండర్ రూ.3వేల నుండి రూ.8వేల వరకు అమ్ముతున్నారని, దీన్ని వెంటనే అరికట్టాలని,జిల్లాలో జరుగుతున్న గ్యాస్ బ్లాక్ మార్కెట్ ను జిల్లా అధికారులు, తక్షణమే కట్టడి చేయాలని అరుణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు బి.పూర్ణిమ రాజు, కే.ఎస్.రామసుందర్రావు, నగర కమిటి సభ్యులు వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర చలివేంద్రం ప్రారంభం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : వేసవికాలంలో దాహార్తుల కోసం స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో లాలా చెరువులో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీవీ సూర్య మోహన్ చలివేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. సూర్య మోహన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ పలు ప్రజోపకార సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నగరంలో అన్నార్తుల ఆకలి తీర్చేందుకు ఉచిత మొబైల్ అన్నదాన సేవలకు అందరూ సహకరించాలని సూర్యమోహన్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ జి రాంబాబు మాట్లాడుతూ దివంగత చింతా ప్రణవ్ రెడ్డి జ్ఞాపకార్థం స్వర్ణాంధ్ర సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.స్వర్ణాంధ్ర గత 28సంవత్సరాలుగా రాజమహేంద్రవరం నగరంలో పలుచోట్ల దాహార్తి కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఈసారి లాలాచెరువుతో పాటు కంబాల చెరువు, హౌసింగ్ బోర్డ్ దగ్గర కూడా ఏర్పాటు చేయనున్నట్లు రాంబాబు తెలిపారు.చలివేంద్రం నిర్వహణకు ఎవరైనా ముందుకు వస్తే మౌలిక సదుపాయాలు ఉచితంగా అందిస్తామని రాంబాబు ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర కార్యదర్శి జి.గంగాధర్, మేనేజర్ హరికృష్ణ, మీరా కుమారి సత్య దివ్య,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ రాజమండ్రి నిలుపుదాం

**- మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీ**

**- 100 మంది ఆదిత్య ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లచే మానవహారాం**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 100మందితో శనివారం ఉదయం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె.ఎన్.రెహమాన్ స్వచ్ఛభారత్ గురించి న ర్యాలీని ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ ర్యాలీలో భాగంగా 1) చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ రాజమండ్రి నిలుపుదాం,!2) ప్లాస్టిక్ సంచుల వినియోగం -పర్యావరణానికి హానికరం!3) మన చెత్త మన బాధ్యత- పరిశుభ్రతే మన సాధ్యత 4) చెత్తను విడదీద్దాం -పర్యావరణాన్ని కాపాడుదాం వంటి నినాదాలతో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నుండి రామాలయం సెంటర్ వరకు ర్యాలీ జరిగింది రామాలయం సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి వాలంటీర్లు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తీగల రాజా రోటరీ క్లబ్ రాజమండ్రి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బొర్రా రాజు, మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ ఎమ్.తులసీదాస్, సచివాలయం సానిటేషన్ సెక్రటరీ లు సేవా ఎస్.కె.షెహనాజ్ విప్పర్తి వెంకట రమణతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి పోలుకొండ సాయి బేటి విమల, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.కిరణ్ కుమార్ తో పాటు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల పర్యవేక్షకులు జాహ్నవి,సమీర,స్వీటీ, సౌమ్య పాల్గొన్నారు. ఆదిత్య డైరెక్టర్, ప్రిన్సిపాల్ వాలంటీర్లకు తమ అభినందనలు తెలియజేశారు.

భారత్ వికాస్ పరిషత్ గోదావరి శాఖ ఆధ్వర్యంలో

## గర్భిణీలకు సీమంతపు వేడుకలు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : భారత్ వికాస్ పరిషత్ గోదావరి శాఖ ఆధ్వర్యంలో శనివారం గర్భిణీ స్త్రీలకు సీమంతపు వేడుకలు నిర్వహించారు.స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల వెనుక ఉన్న పామర్తి ప్లాజాలో ఈ కార్యక్రమం జరిగింది.భారత్ వికాస్ పరిషత్ మాజీ రాష్ట్ర మహిళా కార్యదర్శి డాక్టర్ కే జయప్రద, సౌత్ రీజియన్ టీం మహిళ బాల వికాస్ డాక్టర్ బి అనురాధ, గోదావరి శాఖ అధ్యక్షురాలు బి.రత్నాంబ, పి.అవనిజ రత్నకుమారి, గీత విజయలక్ష్మి, కె జయలక్ష్మి, గోదావరి శాఖ కార్యదర్శి బి రుక్మాబాయి జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ సందర్భంగా 11 మంది గర్భిణీ స్త్రీలకు సీమంత వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గీతాలాపనతో వేడుక ప్రారంభించారు. ప్రముఖులు మహిళల ఆరోగ్యం కోసం ప్రసంగించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ బద్ధంగా సీమంతం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా పుట్టబోయే బిడ్డలందరూ దేశ ప్రయోజనాలను కాపాడే భావి భారత పౌరులు కావాలని వారు ఆకాంక్షించారు. భారత్ వికాస్ పరిషత్ గోదావరి శాఖ మహిళా విభాగం గర్భిణీ స్త్రీలను గౌరవిస్తూ దీవిస్తూ ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, ఎల్. దుర్గా, కే.ధనలక్ష్మి, గీత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న

## కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ డిమాండ్**




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి అడ్మిషన్లు ప్రారంభమంటూ నగరంలో ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీలను తొలగించాలి. పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నాడు పిడిఎస్యూ జిల్లా కార్యాలయం లో ఉన్న ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త ఉన్న కార్పొరేట్ విద్యా సంస్థలైన మరియు కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు 2026 -27 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారని అన్నారు. కార్పొరేట్ సంస్థల వారు బహిరంగంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు వేసి అడ్మిషన్ల కొరకు ఎలక్షన్ ప్రచారం రీతిలో కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ది ఢిల్లీ పబ్లిక్ స్కూల్, దిక్రీడో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ ,ఇంటర్నేషనల్ స్కూల్, అని ప్రచారం నిర్వహిస్తూ ఐఐటి ట్రిబుల్ ఐటీ ఫౌండేషన్ లాంటి కోర్సులు ఎల్కేజీ నుండే ప్రారంభిస్తున్నామని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఆర్థికమే ధ్యేయంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సరైనటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించి,చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్ల పేర్లతో పిఆర్ఓలను ,ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, తల్లిదండ్రులు అవగాహన సదస్సులు, స్కాలర్ షిప్ టెస్ట్ లు పేరుతో , విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేరుతో ఒక్కో స్టూడెంట్ నుండి మినిమం 500-1000 రూపాయలు స్కానర్స్ ద్వారా తీసుకోవడశీ జరుగుతుందని, దసరా, శ్రీరామనవమి, సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులు జాయిన్ అయితే మంచి జరుగుతుందనే ప్రచారంతో విద్యార్థులను అడ్వాన్స్ బుకింగ్ పేరుతో ఫీజులు కట్టించుకుంటున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్ ఫీజులతో పాటు,స్పెషల్ ఫీజు, పుస్తకాల ఫీజులని విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఒక్క సంస్థకి పర్మిషన్ తీసుకుని సబ్ బ్రాంచ్‌ల పేరుతో నూతన భవనాలు నిర్మించడం సరికాదన్నారు.తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉదృతమైన ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి కె.భాను ప్రసాద్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, మావోరెడ్డి, దినేష్ కుమార్, రోహిత్, శ్రీను, శివారెడ్డి, మార్క్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోదీ-ట్రంప్ ఫోన్‌కాల్ మధ్యలో మస్క్..

## స్పందించిన కేంద్రం

విశ్వం వాయిస్ న్యూస్ : పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇటీవల ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. ఈ ఫోన్‌కాల్‌లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా జాయిన్ అయినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ కథనాలపై భారత ప్రభుత్వం తాజాగా స్పందిస్తూ వాటిని తోసిపుచ్చింది. "ఈ స్టోరీ మా దృష్టికి వచ్చింది. మార్చి 24న మోదీ, ట్రంప్ మాత్రమే ఫోన్‌లో మాట్లాడుకున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలు పంచుకోవడానికి అదొక వేదికైంది" అని విదేశాంగశాఖ స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధం గురించి కొన్నిరోజుల క్రితం మోదీ-ట్రంప్ ప్రధానంగా చర్చించారు. ఇంధన సరఫరాకు కీలకమైన హర్మూజ్ జలసంధి తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకత పైనా వారు మాట్లాడుకున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. ఇలాంటి సున్నితమైన జాతీయ భద్రతా సమస్యలపై ఇద్దరు దేశాధినేతలు చర్చించుకుంటుండగా.. మస్క్ కూడా ఫోన్‌కాల్‌లో జాయిన్ అయినట్లు 'ది న్యూయార్క్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. అయితే ట్రంప్, మోదీ మధ్య జరిగిన సంభాషణ గురించి వైట్ హౌస్, భారత ప్రభుత్వం చేసిన ప్రకటనల్లో మస్క్ ప్రస్తావన ఎక్కడా లేకపోయినా.. ఈ వార్తలు రావడం చర్చనీయాంశమైంది. మరోవైపు, ఫోన్ కాల్‌లో మస్క్ పాల్గొనడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట దాటేశారు. ఇవన్నీ అనుమానాలకు తావిచ్చాయి. ఈ సందేహాల నేపథ్యం లోనే భారత ప్రభుత్వం దీనిపై స్పష్టతనిచ్చింది.



# ఉత్తమ విద్యతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు

## రూ.3 లక్షలతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలంక ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి



**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి చేస్తుంది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో సిఎస్ఆర్ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విర్చో ఫౌండేషన్ ఆర్థిక వ్యయంతో రూ.3 లక్షలుతో శేరిలంక పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులును సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం శనివారం ప్రారంభించారు. పాఠశాల భవన మరమ్మతులు, శుభ్రత పనులు, త్రాగునీటి సదుపాయం, ఉపాధ్యాయులకు టేబుల్స్, కుర్చీలు, విద్యార్థులకు కొత్త బెంచీలు, వంటగది ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అదేవిధంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో రెండు మరుగుదొడ్లు నిర్మించి ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమాన్ని సత్యం ఫౌండేషన్ ద్వారా సంకల్ప సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వారి సామాజిక సేవను స్థానికులు, ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదని, పాఠశాలల్లో మంచి వాతావరణం ఉంటేనే విద్యార్థులు ఉన్నతంగా అభివృద్ధి చెందుతారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో మెరుగైన వాతావరణం కల్పించడం ఎంతో అవసరమని, సత్యం ఫౌండేషన్ ద్వారా 127 మంది నిరుపేదలను దత్తత తీసుకుని చదివిస్తున్నా మని గుర్తు చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కార్పొరేట్ సంస్థల సేవలు మరింత విస్తృతం చేయాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సంకల్ప సేవా ఫౌండేషన్ అధినేత రత్న కిషోర్, కూటమి పార్టీ నాయకులు రవ్వా భూషణం, దంగేటి గౌరీ శంకర్, ఎంపీటీసీ కొండేపూడి గంగాభవాని అప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బీరా అప్పారావు, యువజన నాయకులు కొండేపూడి అర్జున్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శేరిలంక గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం విద్యార్థులకు ఒక టేబుల్ ఫ్యాన్, నేల చాపలు, క్రీడా పరికరాలు అందజేశారు.

# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం




**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి నెల మూడవ శనివారం జరుగు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం కొన్ని కారణముల వలన వాయిదా వేయడం జరిగింది. ఈనెల నాల్గవ శనివారం మండల ప్రజా పరిషత్ కార్యలయం నందు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్రపై ప్రతిజ్ఞ చేసి కార్యాలయం పరిసరాలు శుభ్రం చేయుట జరిగింది.

# బెట్టింగ్‌లకు దూరంగా ఉండండి



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** కాట్రేనికోనగ్రామీణ ప్రాంతాల్లో యువత క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌లకు దూరంగా ఉండాలని కాట్రేనికోన ఎస్ఐ ఐ అవినాష్ సూచించారు. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్ ఫ్లాట్ ఫామ్స్, ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడొద్దన్నారు. తక్కువ సమయంలో అధికంగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌కు యువత బానిసలు అవుతున్నారన్నారు అప్పులు చేసి, ఆర్థికంగా నష్ట పోవడంతో మానసిక ఒత్తిడికి గురై తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని,ఆధునిక సాంకేతికత సాయంతో ఇలాంటి అక్రమ కార్యక్రమాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటుందని అవినాష్ తెలిపారు, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలు, ప్రవర్తనపై శ్రద్ధ పెట్టాలన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి,బెట్టింగ్‌లపై పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంటెన్షిప్ శిక్షణలో కాట్రేనికోన హైస్కూల్ ప్లస్ ఇంటర్ విద్యార్థులు



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** సమగ్ర శిక్ష వృత్తివిద్య కోర్సుల్లో భాగంగా జిల్లా అధికారి ఏపీసీ మమ్మీ, జిసిడివోట ఎంఏకే భీమారావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని శ్రీమతి రేఖపల్లి అంబ ఆధ్వర్యంలో పది రోజుల ఇంటెన్షిప్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా కాట్రేనికోన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సం.రం చదువుతున్న విద్యార్థులకు అగ్రికల్చర్,రిటైల్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ విభాగంలో పది రోజులు ఇంటెన్షిప్ శిక్షణా కార్యక్రమం కొనసాగుతూ ఉన్నది. అందులో భాగంగా ఏపీ ఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వేర్హౌస్ కార్పొరేషన్ ఎం రాజు, ఐ సతీష్ వారు శిక్షణ ఇస్తున్నారు. ఈరోజు శిక్షణ కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశీలించటానికి ఒకేషనల్ కోఆర్డినేటర్ రమేష్ విజిట్ చేయడం జరిగిందని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎమ్‌కే పేరిశెట్టి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎం.సుధీర్, పి.రవి వర్మ , కె.విజయ్ ఒకేషనల్ ట్రైనర్స్ పాల్గొవటం జరిగింది.

# రెడ్డిపల్లి సర్పంచ్ కరాటంకు సన్మానం



**అమలాపురం రూరల్, విశ్వం వాయస్ న్యూస్ :** రెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్‌కు వార్డు సభ్యుల కు,మాజీ సర్పంచ్‌లకు,మాజీ ఎం.పి.టి.సిలకు ఘనంగా సన్మానం జరిగింది.ఈ సంధర్బంగా పలువురు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాఅభివృద్ధి కోసం పాటుపడ్డారని అన్నారు.జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో రెడ్డిపల్లి గ్రామానికి అవార్డులు రావడం గర్వకారణంగా ఉందని పలువురు అబినందించారు ఈ కార్యాక్రమంలో ఎ.డి.కెనడి,ఎ.ఓలు మనోహర్, కె. ప్రవీణ్,మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కరరావు,సొసైటీ డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్,ఎం.పి.టి.సి.సత్తి ఆది లక్ష్మి, సూరిబాబు, కార్యదర్శి గణపతి, వార్డు సభ్యులు ఆనెం సురిబాబు(చంద్రరావు) ,ఉప సర్పంచ్ రేలంగి శ్రీను,రేలంగి దుర్గా ప్రసాద్,రేలంగి సత్య దుర్గ, మాజి సర్పంచ్ తవిటిక పుణ్యవతి శ్రీను ఎం.పి.టి.సి.రాంబాబు నల్లా సతీష్, రాజులపూడి మహేష్,గుత్తుల పార్థు, కాంట్రాక్టర్ బాబీ, రాయపురెడ్డి శ్రీనివాసరావు, తవిటికి రాజు, నూకల ఆది వెంకట లక్ష్మి,గుర్రం ధర్మరాజు, డాక్టర్ ఆర్.ప్రకాష్, తదితరులు, పంచాయతీ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గున్నారు.

# మహాకవి పుట్టపర్తి నారాయణాచార్యులకు కలెక్టరేట్‌లో నివాళులు



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

పుట్టపర్తి నారాయణాచార్యుల జీవితం కష్టపడి చదవడం, జ్ఞానం సంపాదించడం, సమాజానికి సేవ చేయడం అనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శనివారం పుట్టపర్తి నారాయణాచార్యుల 112వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా అధికారికంగా స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టపర్తి నారాయణాచార్యులను ఆదర్శంగా తీసుకుని మంచి విద్యను అభ్యసించి దేశానికి ఉపయోగపడే పౌరులుగా మారాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాకవి, సరస్వతీ పుత్రుడిగా పేరుపొందిన పుట్టపర్తి నారాయణాచార్యులు అద్భుతమైన సాహితీ మూర్తి అని కొనియాడారు. 14 భాషల్లో పాండిత్యం సంపాదించి, పదకవితా పితామహుడు అన్నమయ్యను తిరిగి ప్రజలకు పరిచయం చేసిన మహనీయుడని వివరించారు. ఆయన కేవలం తెలుగు కవి మాత్రమే కాకుండా సంస్కృతం, ప్రాకృతం, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు ఇంగ్లీష్, ఫ్రెంచ్ వంటి విదేశీ భాషల్లో కూడా అపారమైన ప్రావీణ్యం కలిగి ఉన్నారని తెలిపారు. అందువల్ల ఆయనను చతుర్దశ భాషా చతురాననగా అభివర్ణిస్తారని పేర్కొన్నారు. ఆయన రచించిన "శివతాండవం" అద్భుత కావ్యమని, అందులో శివుడి తాండవాన్ని అక్షరబద్ధం చేసిన తీరు విశేషమని అన్నారు. ఆయన పదాల లయ, ఛందస్సు వింటుంటే పరమశివుడు మన కళ్లముందే తాండవం చేస్తున్నట్లు అనిపిస్తుందని చెప్పారు. "ఆడెనమ్మా శివుడు, పాడెనమ్మా భవుడు" వంటి పంక్తులు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. అన్నమయ్య సంకీర్తనల పునరుద్ధరణలో పుట్టపర్తి నారాయణాచార్యుల కృషి విశేషమని తెలిపారు. తాళ్లపాక అన్నమాచార్యుల కీర్తనలకు సరైన అర్థతాత్పర్యాలు అందించి ప్రజలకు చాటిచెప్పడంలో ఆయన పాత్ర అమోఘమని అన్నారు. ఆయన చేసిన పరిశోధనల వల్లే నేడు అన్నమయ్య పదాల లోతును అర్థం చేసుకోగలుగుతున్నామని వివరించారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మాట్లాడుతూ, పాండిత్యం పెరిగే కొద్దీ వినయం పెరగాలన్న దానికి పుట్టపర్తి నారాయణాచార్యులు గొప్ప ఉదాహరణ అని అన్నారు. ఎంతో గొప్ప మేధావి అయినప్పటికీ సాదాసీదా జీవితం గడిపారని, మాతృభాషపై మక్కువ, సంప్రదాయాలపై గౌరవం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. పుట్టపర్తి నారాయణాచార్యుల వంటి మహాకవి తెలుగు నేలపై జన్మించడం గర్వకారణమని, ఆయన రచనలను చదవడం, సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. పుట్టపర్తి నారాయణాచార్యులు 1914 మార్చి 28న ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో జన్మించారు. తెలుగు, సంస్కృతం, కన్నడ, తమిళం వంటి అనేక భాషల్లో ప్రావీణ్యం సంపాదించి సరస్వతీ పుత్రుడిగా ఖ్యాతి పొందారు. కవి మాత్రమే కాకుండా అనేక గ్రంథాలను రచించిన ప్రముఖ పండితుడిగా తెలుగు సాహిత్యానికి విశేష సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమణకుమారి, నాగలక్ష్మమ్మ, వికాస జిల్లా మేనేజర్ గోల రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### పోలవరం జిల్లా తొలి కలెక్టర్‌గా

# బాధ్యతలు స్వీకరించిన కె.దినేష్ కుమార్

**ప్రజలే ప్రథమం విధానంతో పరిపాలనకు కట్టుబాటు గిరిజన ప్రాంత అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పి.ఎం.ఆర్.సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం ఉదయం కె.దినేష్ కుమార్ పోలవరం జిల్లా తొలి జిల్లా కలెక్టర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్రంలో చారిత్రాత్మక ప్రాజెక్ట్ అయిన పోలవరం పేరుతో ఏర్పాటు చేసిన కొత్త జిల్లాకు తొలి కలెక్టర్‌గా సేవలందించడం గౌరవంగా, గర్వంగా భావిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కే.దినేష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ "ప్రజలే ప్రథమం" విధానంలో ప్రజలకు సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు. కొత్త జిల్లాగా ఏర్పడిన పోలవరం జిల్లాలో అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, అభివృద్ధికి అపార అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం వ్యక్తిగత బాధ్యతతో పనిచేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. గిరిజనుల ఆకాంక్షల మేరకు ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ ఉంచినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ సమస్యలను అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులతో కలిసి పనిచేస్తూ ప్రజల సమస్యలపై అవగాహన పెంపొందించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పోలవరం జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో మరింత మెరుగ్గా పౌర సేవలు అందించే క్రమంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులు అందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు కలెక్టర్ కె.దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, ఎక్సైజ్ సూపర్డెంట్ సిహెచ్ లావణ్య, ఎస్ డి సి పి అంబేద్కర్,ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, డిఏం & హెచ్ ఓ సరిత, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్,జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్కే దిల్షాద్, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, ఐసీడీఎస్ పీడీకే ఉమా, ఎడ్యుకేటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, డి ఎల్ పి ఓ టీజీ రామకృష్ణ, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ పి.ప్రియాంక, ఎడి ఫిషరీస్ ఎస్కే నజీర్,డిపిఆర్ఓ లక్ష్మణాచార్యులు, ఏఎస్ఓ విజయ భాస్కర్, జిల్లా ఖజానా శాఖ అధికారి ప్రసన్న కుమార్, తాసిల్దారులు బాలాజీ, సిహెచ్ శ్రీనివాసరావు, కరక సత్యనారాయణ, అమ్మాజీ,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు నూతన జిల్లా కలెక్టర్ వారికి మర్యాదకు పూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

# మెగా అభిమాని కందాల చంటికి అభినందన

**జ్ఞాపిక అందజేసిన కొణిదల కుటుంబ సభ్యులు**




**పి.గన్నవరం, విశ్వం వాయస్ న్యూస్ :** పి.గన్నవరం మండలానికి చెందిన ప్రముఖ మెగా అభిమాని కందాల చంటిని మెగాస్టార్ చిరంజీవి కూతురు మెగా ప్రొడ్యూసర్ సుస్మిత కొణిదెల, మెగా సిస్టర్ డాక్టర్ మాధవి అభినందించారు. హైదరాబాదులో అఖిలభారత చిరంజీవి అభిమానుల సంఘ అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలలో మెగా హీరోల పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న కందాల చంటి ని వారు అభినందించి జ్ఞాపిక షీల్డ్ అందజేశారు.

# గ్రామ అభివృద్ధికి శ్రీకారం

**రూ. 29 లక్షల పనులకు సర్పంచ్ అరుణకుమారి శంకుస్థాపనలు**

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల రూ. 29 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ శనివారం శంకుస్థాపనలు చేశారు. గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మౌలిక వసతుల మెరుగుదలకు ఆమె తీసుకుంటున్న చర్యలు గ్రామస్థుల ప్రశంసలు పొందుతున్నాయి. హైవేకు ఆనుకుని ఉన్న కర్మాయిపేట మిగులు రోడ్డు నిర్మాణానికి రూ. 15 లక్షలు, వీఎస్ఆర్ కాలనీ సాయి స్ట్రీట్ రోడ్డు నిర్మాణానికి రూ. 14 లక్షలు కేటాయించి, ఈ రెండు రోడ్డు నిర్మాణ పనులకు వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ మాట్లాడుతూ, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, వార్డు సభ్యులు చింతా సుజాత, జొన్నాడ పల్లాలమ్మ, గుత్తుల నాగేంద్ర, గ్రామ కమిటీ సభ్యుడు వాకా శ్రీను, కార్యదర్శి ఆర్ఎస్ఎస్ సూరపరాజు, జేఏబీసీ ఆదినారాయణ, రిటైర్డ్ కార్యదర్శి రాజా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పార్థు తదితరులు పాల్గొన్నారు.

### పోతవరం సమీపంలో

# పెద్దపులి సంచారం



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవీపట్నం మండలంలో పెద్దపులి సంచారం రెండోరోజు కొనసాగుతుండటంతో గిరిజన గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మండలంలోని పోతవరం గ్రామ సమీపంలోని జోడిమామిళ్ళు అటవీ ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు స్థానికులు గమనించి అధికారులకు సమాచారం అందించారు.ఈ పులి సంచారం మరో కొద్ది దూరం కొనసాగితే పోలవరం ముంపు ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.దీంతో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ సూచిస్తోంది.ఈ ఘటనపై స్పందించిన రంపచోడవరం సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అనూష మాట్లాడుతూ,అటవీ ప్రాంతాలకు ఎవరూ ఒంటరిగా వెళ్లకూడదని, గుంపులుగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా పశువులను మేపేందుకు వెళ్లే వారు అత్యంత జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు.ఇప్పటికే పులి సంచారం నేపథ్యంలో అటవీ సిబ్బంది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు.పులిదాడుల వల్ల పశువులు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకుంటే బాధితులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందజేస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.ప్రజలు అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు భయాందోళనలకు లోనవుతుండగా,అధికారులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర లక్ష్యంతో ముందడుగు

**పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత**

**కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్**



**రామచంద్రపురం, విశ్వం వాయస్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని శ్రీ కృత్తివెంటి వీర్రాజు పంతులు హార్టీకల్చరల్ ఒ పాలిటెక్నిక్ కళాశాల బాలికల వసతి గృహం మెయిన్ రోడ్ వద్ద మునిసిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు అధ్యక్షతన ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలను "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్"గా తీర్చిదిద్దడం అత్యవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, చెత్తను తడి, పొడి మరియు ప్రమాదకర వ్యర్థాలుగా వర్గీకరించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. తడి చెత్త నుండి ఆర్గానిక్ విధానంలో కంపోస్ట్ తయారు చేయడం, పొడి చెత్తను రీసైక్లింగ్ సెంటర్లకు పంపించడం ద్వారా సర్కులర్ ఎకానమీ సాధ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు ఆర్‌పిలు, విద్యార్థులు మొక్కలను బహుమతిగా అందజేశారు. అలాగే ఆర్.పిలు, ఎస్‌హెచ్‌జి సభ్యులకు గృహ స్థాయిలో కంపోస్టింగ్ నిర్వహించేందుకు అవసరమైన బిన్లు, కొబ్బరిపట్టు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యువత ముందుండాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, గడి గోవిందు, దంగేటి గౌరీ శంకర్, కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాను వీడిన కడలి లక్ష్మీ



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** బి.సావరం గ్రామానికి చెందిన సీనియర్ వైకాపా నాయకురాలు కడలి లక్ష్మీ వైకాపాకు ను వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేశారు. తన రాజీనామ పత్రాన్ని రాజోలు నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త పాముల రాజేశ్వరి దేవి, రాజోలు మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాస రావుకు అందించారు. ఆమె సుమారు 12 సంవత్సరాల పాటు మహిళా నాయకురాలిగా వైకాపాలో సేవలందించారు. తాటిపాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, పంచాయతీ పాలక వర్గ సభ్యురాలుగా పనిచేశారు. కొన్ని వ్యక్తిగత కారణాల చేత వైకాపా వీడానని అన్నారు.

# లింగంపర్తిలో అల్లూరి విగ్రహ పునర్నిర్మాణం ఘనంగా ఆవిష్కరణ

**సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో కార్యక్రమం – మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభం – 3000 మందికి అన్నదానం**



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలోని నంది సెంటర్‌లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పునర్నిర్మించి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ (ఎంఎల్) పార్టీ నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు విగ్రహాన్ని ఆవిష్కరించగా, సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. మన్యం ప్రాంతంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అల్లూరి రాజీలేని పోరాటం చేసి గిరిజనులకు స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడిన గొప్ప విప్లవ వీరుడని తెలిపారు. బ్రిటిష్ పాలకులు ఆయనను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి 1924 మే 7న తుపాకులతో కాల్చి చంపారని వివరించారు. కోసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు మన్యం అగ్గిపిడుగు, విప్లవ జ్యోతి అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను మరిచిపోకుండా గుర్తుంచుకోవాలని అన్నారు. నేటికీ పేదలకు పూర్తి స్థాయి స్వాతంత్రం అందలేదని, సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు, సిపిఐ (ఎంఎల్) మండల కార్యదర్శి గండేటి నాగమణి, సహాయ కార్యదర్శి కందుల ప్రసాద్, కందుల క్రాంతికుమార్, గిరిజన సంఘం నాయకులు సోమల కుశల, బేడుగు రాఘవ, నాగులపల్లి సంక్ర, మసిరపురాజారావు, వల్లికొండలరావు, మాడెం బాబురావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఈ కార్యక్రమం సందర్భంగా సుమారు 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వేళంగి మల్లికార్జున లోయలో స్వచ్ఛ రక్షిత అడవి కార్యక్రమం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వేళంగి పంచాయతీ పరిధి గ్రామమైన సార్లంక రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న మల్లికార్జున లొద్ది శివాలయం వద్ద పరిశుభ్రత కార్యక్రమాన్ని శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రిజర్వ్ ఫారెస్టుల్లోని దేవాలయాలు పర్యావరణ పరంగా సున్నితమైనవి, ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత కలిగినవి. ఐతే ఆధ్యాత్మిక ప్రదేశాల్లో భక్తులు వదిలి వెళ్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఈ సహజ అటవీ పరిసరాల వాతావరణాన్ని విపరీతంగా దెబ్బతీస్తున్నాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని అటవీ శాఖ స్థానిక భాగస్వాములతో కలిసి ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టిందని, సుమారు 50 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, అడవి ప్రాంతం సమీప వాగును శుభ్రపరిచి సహజ సౌందర్యాన్ని పునరుద్ధరించామని జిల్లా అటవీశాఖ అధికారి ఎన్.రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. అటవీశాఖ అధికారులు అడవుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అడవిలోని దేవాలయాలకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణానికి అనుకూలంగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. భక్తి, సామాజిక బాధ్యత కలిసి నప్పుడే పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం రేంజ్ అటవీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, స్వచ్ఛ సేవకులు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఏపీ అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి

**రాజకీయ పార్టీలకు మీడియా సంస్థలు ఉండడం సమాజానికి చేటు – 2024 తర్వాత ఏపీలో మీడియాకు మాట్లాడే స్వేచ్ఛ వచ్చింది**

**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం – ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**








**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీలో మీడియాకు ప్రశ్నించే స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛను కల్పించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గతంతో పోల్చుకుంటే మీడియాలో విలువలు వేగంగా పడిపోతున్నాయని... విలువల పునరుద్ధరణ జరిగేలా చూడాలని జర్నలిస్టులను సీఎం కోరారు. రాజకీయ పార్టీలకు సొంత మీడియా ఉండటం ప్రమాదానికి దారితీస్తోందని అన్నారు. తమది జర్నలిస్ట్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తి మేరకు కృషి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రికి ఐజేయూ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీనియర్ జర్నలిస్టులను సీఎం అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విజయవాడలో ఐజేయూ 11వ ప్లీనరీని జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్ లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పుడు ఫలితాలు కనిపిస్తున్నాయని ఐజేయూ ప్రతినిధులు చెప్పడం సంతోషంగా ఉంది. ప్రస్తుత కాలంలో జర్నలిజం బాగా మారిపోయింది. మీడియా విపరీత పోకడలు సమాజానికి మంచిది కాదు. అలవోకగా అబద్ధాలను చిత్రీకరిస్తున్నారు. మీడియాలో విలువలు, సిద్ధాంతాలు పడిపోతున్నాయి. దీన్ని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉంది. 2019లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ వివేకానందరెడ్డి చనిపోతే నాపై తప్పుడు వార్తలు రాశారు. మొదట వైఎస్ వివేకా మరణాన్ని గుండెపోటుగా చిత్రీకరించారు. పోస్టు మార్టానికి ఆదేశించడంతో అసలు విషయాలు బయటపడేసరికి హత్య నెపాన్ని నాపై మోపారు. నారాసుర రక్త చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి సాక్షిలో తప్పుడు వార్త రాశారు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరగ్గకుండా నియంత్రించేలా జర్నలిస్టులు కృషి చేయాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మాది మీడియా ఫ్రెండ్లీ ప్రభుత్వం**

"మాది మీడియా ఫ్రెండ్లీ ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఏమవుతుందో గత ఐదేళ్లలో చూశాం. పాజిటివ్ న్యూస్ ఇవ్వమని కోరడం లేదు. ప్రొగ్రెసివ్ న్యూస్ ఇవ్వాలని మీడియాను కోరుతున్నా. మంచిని, శాంతిని, అభివృద్ధిని ప్రమోట్ చేయాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని మీడియానే ప్రపంచానికి తెలియచేయాలి. రాష్ట్రాభివృద్ధిలో మీడియా తగిన పాత్ర పోషించాలి. ఇవాళ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్దత కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. వచ్చే ఐదేళ్లల్లో అమరావతిలో అద్భుతమైన అభివృద్ధిని చూస్తారు. అలాగే వివిధ రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోందని దాన్ని జర్నలిస్టులు అధ్యయనం చేసి విశ్లేషించాలి. రాష్ట్ర రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే 2019-24 మధ్య కాలంలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగింది. గత ఐదేళ్లల్లో జరిగిన వ్యవహారాన్ని మీడియా అంతా చూసింది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులు అన్నారు. ఏది పడితే అది చేశారు. ఏది పడితే అది మాట్లాడారు. వీటిని కొన్ని సందర్భాల్లో మీడియా తప్పు పట్టింది. తాము చేసిన తప్పులను ఎత్తి చూపే మీడియాను కంట్రోల్ చేయడానికి నాటి ప్రభుత్వం జీవో నెంబర్ 2430 తెచ్చింది. సోషల్ మీడియా ఇప్పుడు అతి పెద్ద సమస్యగా ఉంది. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీన్ని నియంత్రించేలా జర్నలిస్టులు చొరవ తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

**జర్నలిస్టుల సంక్షేమం చూసే బాధ్యత మాది**

"ఉమ్మడి ఏపీలో మండల రిపోర్టర్లకు అక్రిడేషన్లు ఇవ్వడం తెలుగుదేశం హయాంలోనే మొదలైంది. జర్నలిస్టులకు నాడు వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు కూడా చేశాం. జర్నలిస్టుల మీద దాడులు జరిగితే విచారణకు జిల్లాలో ఎస్పీ స్థాయిలో కమిటీ విచారించేలా నిబంధనలు తెచ్చాం. 2014 తరువాత డెస్క్ జర్నలిస్టులకు, సబ్ ఎడిటర్లకు అక్రిడేషన్లు, బస్సు ప్రయాణంలో రాయితీలు కల్పించాం. 2014-19 మధ్య జర్నలిస్టులకు రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించగా గత ప్రభుత్వంలో తీసేశారు. మేము 2018లో 20 వేల అక్రిడేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం వాటిని సగానికి తగ్గించింది. అర్హులందరికీ అక్రిడేషన్లు ఇస్తాం. హైదరాబాద్ లో మంత్రుల క్వార్టర్ల కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ప్రెస్ క్లబ్ కు ఇచ్చాం. అమరావతిలో ఐజేయూ కార్యాలయానికి స్థలం ఇచ్చే అంశాన్ని సబ్ కమిటీకి అప్పజెబుతాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**అమరావతిపై షర్మిల ట్వీట్..**

# 'మళ్లీ జగన్ లాంటి వాళ్లు వస్తే..?'



రాజధానిగా అమరావతి చట్టబద్ధతను పటిష్టం చేసే దిశగా అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే, విభజన చట్టంలోని కీలక హామీలను కేంద్రం నుంచి రాబట్టడంలో ప్రభుత్వం విఫమలవుతోందని విమర్శనాస్త్రాలు సంధించారు. కేంద్రం ఇచ్చేది 'ముష్టి' కాదు.. అది ఏపీ ప్రజల 'హక్కు' అంటూ షర్మిల తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఇక తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై షర్మిల వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపును కొనియాడుతూనే 'మళ్లీ జగన్ లాంటి వాళ్లు వస్తే' అంటూ షర్మిల వ్యాఖ్యానించడం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. రాజధాని మార్పు వంటి నిర్ణయాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సెక్షన్ 5 సవరణకు కేంద్రాన్ని కోరడం మంచి పరిణామమని షర్మిల తన ట్వీట్ లో అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగానే 'మళ్లీ ఏ జగన్ వంటి వారు వస్తే రాజధాని పరిస్థితి ఏంటన్న ముందుచూపు ఉండటం మీ విజన్ అనుకుందాం.. కానీ కేవలం గెజిట్‌లో పేరు మార్పుతోనే అమరావతి నిర్మాణం పూర్తవుతుందా?" అని ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రశ్నించారు. ప్రధానంగా 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలను ప్రస్తావిస్తూ ఆమె ఘాటైన ప్రశ్నలు వేశారు. కొత్త రాజధానిలో రాజ్‌భవన్, హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ వంటి రాజ్యాంగబద్ధమైన భవనాల నిర్మాణానికి కేంద్రమే పూర్తి నిధులు ఇవ్వాలని సెక్షన్ 94(3) స్పష్టం చేస్తోంది. దీనిపై అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయడం లేదు? అంటూ షర్మిల తన ట్వీట్ లో నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అరకొర నిధులతో సరిపెట్టుకుందామా? లక్ష కోట్ల రూపాయల భారాన్ని ప్రజల నెత్తిపై వేస్తారా? అని ఆమె నిలదీశారు. గతంలో ప్రధాని మోదీ రాజధాని శంకుస్థాపన సమయంలో ఇచ్చిన 'చెంబుడు నీళ్లు, తట్టెడు మట్టి'నే గొప్ప ప్రసాదంగా భావిద్దామా అని షర్మిల ఎద్దేవా చేశారు.

**గెజిట్ పత్రాల సాక్షిగా.. కేంద్రానిదే బాధ్యత**

విభజన చట్టం గెజిట్ (నెం. 6, మార్చి 1, 2014) ప్రకారం, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బాధ్యత కేంద్రానిదే. ముఖ్యంగా సెక్షన్ 94(3) కింద ఆర్థిక సహాయం అందించడం కేంద్రం చట్టబద్ధమైన బాధ్యత అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. అమరావతిని కేవలం కాగితాల మీద రాజధానిగా స్థిరీకరించడం కంటే, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను హక్కుగా సాధించుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్రం విభజన చట్టానికి తూట్లు పొడుస్తుంటే అసెంబ్లీ వేదికగా ఎందుకు మౌనంగా ఉంటున్నారని, అప్పులు ఇప్పిస్తే చాలని రాజీ పడటం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతమని ఆమె హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరపున తాము సంధిస్తున్న ఈ ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.

# అమరావతిపై జగన్ మౌనం.. వ్యూహాత్మక తప్పిదమా?

ప్రత్యేక సందర్భంలో విపక్ష నేత జగన్ తోపాటు మిగిలిన ఎమ్మెల్యేలు పత్తా లేకుండా పోయారని అధికారపక్షం విమర్శలు గుప్పిస్తోంది. ఏపీ రాజకీయాలను 'రాజధాని' సెంట్రిక్ పాలిటిక్స్ హీటెక్కిస్తున్నాయి. అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక తీర్మానం కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైన వేళ ప్రతిపక్షం వైసీపీ గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. గతంలో మూడు రాజధానులను ప్రతిపాదించిన వైసీపీ ఇప్పుడు అమరావతికి వ్యతిరేకం కాదని చెప్పడంలో గందరగోళం ఎదుర్కొంటోందా? అన్న చర్చకు కేంద్ర బిందువుగా మారింది. ప్రత్యేక సందర్భంలో విపక్ష నేత జగన్ తోపాటు మిగిలిన ఎమ్మెల్యేలు పత్తా లేకుండా పోయారని అధికారపక్షం విమర్శలు గుప్పిస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అమరావతి తీర్మానంపై చర్చ జరుగుతుంటే, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డితో సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎవరూ సభలో కనిపించకపోవడాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దగ్గర నుంచి కూటమి ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. రాజధానిపై వైసీపీకి చిత్తశుద్ధి లేదని ఈ రోజు మరోసారి స్పష్టమైందని విమర్శిస్తున్నారు. సాధారణంగా ఇలాంటి కీలక అంశాలపై ప్రతిపక్షం తన వాదనను బలంగా వినిపించాల్సి ఉంటుందని అంటున్నారు. కానీ, సభకు రాకపోవడం ద్వారా వైసీపీ తన వైఖరిని స్పష్టం చేయడంలో వెనకబడిందని వ్యాఖ్యానిస్తున్నారు.

**సజ్జల క్లారిటీ.. జగన్ మౌనం!**

"మేము అమరావతికి వ్యతిరేకం కాదు" అని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పలు సందర్భాల్లో స్పష్టం చేశారు. అయితే అదే పార్టీ స్టాండ్ అయినప్పుడు, నేరుగా అసెంబ్లీలో తీర్మానానికి మద్దతు తెలపడమో లేదా తమ అభ్యంతరాలను చెప్పడమో చేస్తే వైసీపీ రాజకీయంగా సరైన వ్యూహం అనుసరించినట్లు అయ్యేదని అంటున్నారు. కానీ, సభకు గైర్హాజరు కావడమే విమర్శలకు తావిస్తోందని అంటున్నారు. కనీసం జగన్ మీడియా ముందుకు వచ్చి తన అంతరంగాన్ని బయటపెట్టినా బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోందని అంటున్నారు.



**జగన్ మదిలో ఏముంది?**

ప్రస్తుత పరిణామాలను చూస్తుంటే కొన్ని కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇప్పటికీ మూడు రాజధానుల వైఖరికే మొగ్గు? చూపుతున్నారా? అన్న ప్రశ్నకు ఆస్కారమిస్తున్నారని అంటున్నారు. వైసీపీ అసెంబ్లీకి హాజరుకాకపోవడంతో అమరావతికి చట్టబద్ధత కల్పించే క్రెడిట్ మొత్తం కూటమి ప్రభుత్వానికి దక్కిందని వ్యాఖ్యానిస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా వైసీపీ మౌనంగా ఉండటం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





### తాబేలు మెట్ట - ఏనుగు కొండలో

# పీపీపీ విధానంలో టూరిజం అభివృద్ధి

## పర్యాటక రిసార్ట్స్ ఏర్పాటుకు ముందుకు రావాలి - కలెక్టర్ కీర్తి చేకూరి



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ : పురాతన రామాలయం ఉన్న రామ దుర్గం, తాబేలు మెట్ట - ఏనుగు కొండ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధి పనులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పి పి పి) విధానంలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం పురుషోత్తమపట్నం గ్రామంలో పర్యటన సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రామదుర్గం - ఏనుగు కొండ ప్రాంతం లో ప్రతిపాదించిన 7.5 ఎకరాల స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, పర్యాటక ప్రాంతాలుగా ప్రత్యేక గుర్తింపు పొందిన పురాతన రామాలయం ఉన్న రామాదుర్గం పర్యాటక కేంద్రం ఇక్కడే ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఏనుగు కొండ - తాబేలు మెట్ట ప్రాంతంలో టూరిజం రిసార్ట్స్, రెస్టారెంట్లు వంటి యూనిట్ల స్థాపనకు అనువైన 7.5 ఎకరాల భూమిని గుర్తించి నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం కోసం అవసరమైన మార్గదర్శ కాలను టూరిజం వెబ్‌సైట్‌లో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వెండర్లు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం అందించే పలు రాయితీలు, విద్యుత్ టారిఫ్ సబ్సిడీలు, జీఎస్టీ రాయితీలు తదితర ప్రయోజనాలను వినియో గించుకోవాలని సూచించారు. ఈ ప్రాంతం పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధి దృష్ట్యా ప్రత్యేక ప్రాధాన్యం కలిగినదిగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న పోలవరం ప్రాజెక్టును సందర్శించేందుకు వచ్చే పర్యాటకులకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉండటంతో పాటు, రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యంలో వసతి సదుపాయాల కోసం ఇది ఉత్తమ కేంద్రంగా మారు తుందని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, ఆసక్తి గల పెట్టుబడిదారులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం ప్రాంతీయ సంచాలకులు ఎన్‌వీ వి.వి. ఎస్. మూర్తి, జిల్లా టూరిజం అధికారి పి. వెంకట చలం, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

### బత్తుల కృషితో 256 ఎకరాలకు

# 22 (ఎ) నుండి విముక్తి : అడపా

## రాజానగరం మండలంలో గోదావరి జలాల పంపిణీకి 194 కోట్లు



కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : దశాబ్ద కాలంగా ఉన్న కోరుకొండ నరసన్న ఆలయభూముల సమస్యను రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ పరిష్కరించి కోరుకొండ మండలంలోని అన్ని వర్గాల ప్రజల మనలను పొందాలని జనసేన పార్టీ నాయకులు అడపా శ్రీనివాస్ అన్నారు. శనివారం కోరుకొండ జనసేనపార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన మాజీ శాసనసభ్యులు చేయలేని పని, మా నాయకుడు బత్తుల చేసి చూపించారన్నారు. సీతానగరం నుండి పురుషోత్తపట్నం రోడ్లో ప్రయాణం చేయడానికి ప్రజలు హాడలెత్తిపోయ వారని, నేడు పది కిలోమీటర్లు రోడ్డు వేయించిన ఘనత తమ శాసనసభ్యులు బత్తులకే దక్కిందన్నారు. రాజానగరం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రతి ఇంటికి గోదావరి జలాలను అందించాలన్న లక్ష్యంతో రాజానగరం మండలానికి 194 కోట్లు, కోరుకొండ మండలానికి 4.42 కోట్లు, సీతానగరం మండలానికి 2.58 కోట్లు మంజూరు చేయించిన ఘనత బత్తులదే అన్నారు. పురుషోత్తపట్నం సత్యసాయి త్రాగునీరు సమస్యను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, బత్తుల మరమ్మతుల కోసం 1.76కోట్లు తీసుకువచ్చారన్నారు. రానున్న మూడేళ్లలో రాజానగరం నియోజకవర్గ అభివృద్ధిని, ఒక రోల్డ్ మోడల్ గా నిలిపి, బత్తుల పేరును చిరస్థాయిగా నిలుపుతామన్నారు.

# మొండి బకాయిల వసూళ్లకు చర్యలు : అడపా

## - రైతులు సహకరిస్తే త్వరలో కొత్త రుణాలు



కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : శ్రీరంగపట్నం సొసైటీలో రుణాలు తీసుకున్న రైతుల నుంచి వసూళ్లకు సొసైటీ సిబ్బంది ప్రతిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు సొసైటీ అధ్యక్షులు అడపా వీరబాబు తెలిపారు. శనివారం సొసైటీ అధ్యక్షులు అడపా వీరబాబు ఆధ్వర్యంలో సొసైటీ సర్వజన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో గణపతి మాట్లాడుతూ సొసైటీకి ఈ ఏడాది ఎరువుల ద్వారా 2.07 లక్ష రూపాయలు ఆదాయం సమకూరిందన్నారు. సొసైటీ ద్వారా 573 మంది రైతులకు స్వల్ప కాలిక రుణాలు 2.82 కోట్లు, దీర్ఘకాలిక అప్పులు 3.24 కోట్లు, ఎస్టీ అదర్స్ 3.95 కోట్లు, కౌలు రైతుల అప్పులు లక్ష 65వేల రూపాయలు వంటి అంశాలు రైతులకు తెలియజేశారు. అధ్యక్షులు అడపా మాట్లాడుతూ శ్రీరంగపట్నం, కోటికేశవరం గ్రామాల్లో నిర్మించిన గోడౌన్లు నిరుపయంగా ఉన్నాయని, దీంతో సుమారు లక్ష 30వేల రూపాయలు, దీనికి వడ్డీ సొసైటీకి భారంగా మారిందన్నారు. రైతుల మొండి బకాయిల వసూళ్లకు ప్రతిష్ట చర్యలు చేపడుతున్నామని, డిసిసిబి బ్యాంకు సిబ్బంది రైతులు సహకరించాలన్నారు. శ్రీరంగపట్నం రైతు పెనకటి రామకృష్ణ సీఈఓ స్వర్గీయ శ్రీనివాస్ కు పూర్తి అప్పు చెల్లించగా, ఆ రైతుకు నకిలీ రసీదు సంబంధిత దస్త్రాలు కూడా అందజేసి, బ్యాంకులో ఆయన పేరు మీద రుణం చెల్లించలేదన్నారు. ఆయనతో పాటు, సహకరించిన బ్యాంకు సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీనివాస్ పేరు మీద సొసైటీలో సుమారు మూడు కోట్ల రూపాయల అప్పు కనిపిస్తుందని, అప్పు రికవరీకి కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొండి బకాయిల రైతుల ఇళ్లకు వెళ్లి, కచ్చితంగా రుణాలు వసూలు చేసేలా సొసైటీ తీర్మానించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల పెద్దమ్మజీ రమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తనకాల వెంకటరమణమ్మ నాగేశ్వరరావు, సొసైటీ నెంబర్లు కోయిడాల వెంకటరమణ, దొడ్డి మంగయమ్మ అప్పలరాజు, తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం, తనకాల బాబు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### యశోదా ఆసుపత్రిలో

# క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స విజయవంతం

## యువకుడికి రిస్క్ రీడో బెంటాల్ సర్జరీ - యశోద వైద్యుల ప్రతిభ





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : యశోదా ఆసుపత్రిలో క్లిష్టమైన గుండె శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు యశోద ఆసుపత్రి వైద్యులు ప్రముఖ కార్డి యాక్ సర్జన్ డాక్టర్ సుధీర్ వల్లూరి పేర్కొన్నారు. శనివారం స్థానిక హోటల్ మంజీరాలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజమండ్రికి చెందిన పాతికేళ్ల యువకుడికి అత్యంత క్లిష్టమైన రిస్క్ రీడో బెంటాల్ గుండె శస్త్రచికిత్సను యశోద హాస్పిటల్స్- సికింద్రాబాద్ యూనిట్లో విజయవంతంగా నిర్వహించామన్నారు. గతంలో హృదయ శస్త్ర చికిత్స చేయించుకున్న రోగి, ఆఒర్టిక్ రూట్, వాల్వ్ సమస్యలతో ఆసుపత్రికి చేరారని, పరిస్థితి విషమంగా ఉండ టంతో రీడో బెంటాల్ సర్జరీ అవసరమైందని, ఇలాంటి శస్త్రచికిత్సలు గాయ మచ్చలు, అధిక రక్తస్రావం వంటి కారణాలతో అత్యంత ప్రమాదకరంగా ఉంటాయని డాక్టర్ సుధీర్ ఈసందర్భం గా తెలిపారు. డాక్టర్ సుధీర్ మరియు వారి నిపుణుల బృందం సమగ్ర ప్రణా ళికతో శస్త్రచికిత్స నిర్వహించి, దెబ్బతిన్న ఆఒర్టిక్ రూట్, వాల్వ్‌ను మార్చి, కొరోనరీ ఆర్టరీలను పునఃస్థాపించామని, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తై రోగి పూర్తిగా కోలుకుని సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ వల్లూరి మాట్లాడుతూ.. రీడో బెంటాల్ శస్త్రచికిత్సలు అత్యంత సవాలుతో కూడుకున్నవని, ఖచ్చితమైన ప్రణాళిక, నైపుణ్యం, బృంద సమన్వయం ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్ క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సల్లో ప్రత్యేక నైపుణ్యం సాధించి, ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందుబాటులో కార్డియాక్ వైద్య సేవలు అందించేందుకు ప్రతి నెల వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కార్డియాక్ సర్జరీ ఓపిడీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.. ప్రతి నెల మొదటి శనివారం జంగారెడ్డిగూడెం, రెండోవ శనివారం తణుకు, నాలుగో శనివారం రాజమండ్రిలో ఈ ఓపిడీలు నిర్వహించబడు తున్నాయని ఉభయగోదావరి ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ నల్లం బాల వీరభద్ర, అండ్ ఎక్సిక్యూటివ్ రాఘవ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# పుకార్ల భయంతో పెట్రోల్ అక్రమ నిల్వలు

**పట్టని అధికార యంత్రాంగం**
**సోషల్ మీడియా ప్రచార ప్రభావం , ఇళ్ల వద్ద ప్రమాదకర నిల్వలు**
**ప్రమాదకరంగా పరిస్థితి, పొంచిఉన్న బ్లాక్ మార్కెట్ ముప్పు**
**అక్రమార్కుల దురుద్దేశం - అధికారుల మౌనం ఆందోళనకరం**





రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులను కారణంగా చూపుతూ దేశంలో పెట్రోల్ కొరత ఏర్పడుతుందని సోషల్ మీడియాలో విస్తృతంగా పుకార్లు వ్యాపించడంతో భయపడిన ప్రజలు అవసరానికి మించిన పెట్రోల్ కొనుగోలు చేసి తమ ఇళ్ల వద్ద నిల్వ చేసుకున్నారు. ఇదే అదునుగా పరిస్థితిని కొందరు అక్రమార్కులు అవకాశంగా మలుచుకుంటూ, భవిష్యత్తులో ధరలు పెరుగుతాయని భావించి పెద్ద మొత్తంలో పెట్రోల్ను నిల్వ ఉంచి, తరువాత బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మాలనే దురుద్దేశంతో అక్రమ నిల్వలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ప్రత్యేకంగా ప్లాస్టిక్ డబ్బాలు, బారెల్స్లో ఇళ్లలోనే పెట్రోల్ నిల్వ చేయడం ప్రమాదకరంగా మారుతోంది. చిన్న స్పార్క్ లేదా వేడి కారణంగా భారీ అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని చోట్ల జరిగిన ప్రమాదాలు పెను నష్టాన్ని మిగల్చడంతో అలాంటి ఘటనలు పునరావృతం అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ అంశంపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ప్రజల్లో మరింత ఆందోళనకు దారి తీస్తోంది. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాన్ని నియంత్రించడం, ప్రజలకు సరైన సమాచారం అందించడం, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం అని నిపుణులు సూచిస్తున్నారు. పుకార్లు ఒకవైపు భయాన్ని పెంచుతుంటే, అక్రమార్కుల చర్యలు మరోవైపు ప్రజల ప్రాణాలకు సైతం ముప్పు తెస్తున్నాయి. పరిస్థితి విషమించకముందే అధికారులు అప్రమత్తమై తనిఖీలు నిర్వహించాలని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, లేదంటే ఈ నిర్లక్ష్యం భారీ ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు.

### పరిశుభ్రతపై ప్రతి ఒక్కరిలో

# మార్పు రావాలి

## కమిషనర్ రాహుల్ మీనా





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలని కమిషనర్ రాహుల్ మీనా కోరారు. శనివారం 16వ వార్డు ఆవా రోడ్డు వాంబే కాలనీ గ్రౌండ్‌లో "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తొలుత అందరితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఒక ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాన్ని నిర్వ హిస్తుండగా, ఈనెల 'జీరో వేస్ట్ ఇన్‌స్టి ట్యూషన్స్' (వ్యర్థ రహిత సంస్థలు) థీమ్‌తో కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. నగరంలోని ప్రతి సంస్థను వ్యర్థరహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థను 'జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్'గా తీర్చిదిద్దడం ద్వారా రాజమహేంద్రవరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలకు అవగాహన, భాగస్వామ్యాన్ని పెంచడం కోసం నగరపాలక సంస్థ చేస్తున్న నిరంతర ప్రయత్నాలను వివరించారు. పరిశుభ్రమైన, సుస్థిరమైన పర్యావరణాన్ని సాధించడంలో వ్యర్థాలను మూలం వద్దనే వేరు చేయడం ఎంతో కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరియైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై పౌరులకు అవగాహన కల్పించి.. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాల కోసం వేర్వేరు డబ్బాలను ఉపయోగించవలసిందిగా సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు అందరూ కృషి చేయాలని.. ప్రతినెలా మూడవ శనివారం విధిగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ రీటా, స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో రగడ

**మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పై ఫిర్యాదు చేయటానికి వెళ్ళిన వైఎస్ఆర్సిపి నేతలు**
**ఫిర్యాదు రశీదు ఇవ్వటానికి నిరాకరించిన సిఐ బాజీలాల్ - సీఐ తీరును నిలదీసిన ఎంపీ భరత్**





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దళితుల గురించి దళిత సంఘాల గురించి ఆడియోలో ఆదిరెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడారని, నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగాలని డిమాండ్ చేసామని, ఫిర్యాదు రశీదు ఇవ్వబోమని సిఐ బాజీలాల్ వాదించటం దారుణమని మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. శనివారం వైసీపీ నేతలతో కలిసి ఆయన ప్రకాశం నగర్ పోలీసు స్టేషన్ కు వెళ్ళి ఆదిరెడ్డి అప్పారావు పై ఫిర్యాదు చేశారు. అక్కడ నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ ఆడియోలో అప్పారావు ఎస్సీ వర్గాల పట్ల మాట్లాడిన తీరు చూస్తే అత్యంత దారుణంగా ఉందని, ఆదిరెడ్డి అప్పారావు ఆడియోలను నేషనల్ ఫోరెన్సిక్ లాబరేటరీ పంపించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా ఈ వ్యవహారంపై ఎంక్వయిరీ వేసి నిజానిజాలు నిర్ధారించాలని, లేదంటే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు. గంటసేపు వాగ్వాదం చేస్తే అప్పుడు సి.ఐ. బాజీలాల్ అకనాలెడ్జిమెంట్ కాఫీఇచ్చారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భరత్‌తో పాటు రాజమండ్రి వైసీపీ యస్ సి విభాగం అధ్యక్షులు తిరగాటి దుర్గారావు, రాష్ట్ర యస్ సి విభాగం అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, మార్తి నాగేశ్వరరావు, దాసీ వెంకటరావు, గారా చంటి, అల్లు జయరాజ్, సుందర్ సింగ్, శివ, విజయ్, పులి సాగర్, చిన్నా, కొవ్వడ కృష్ణ, దొమ్మేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
ఆశలెరుగని.. అర్థయుందం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
✦ సువర్ణావకాశం ✦
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు | వాహనాల అమ్మకం | ట్యూషన్ & & విద్య | ఉద్యోగ అవకాశాలు | సర్వీసు& రిపేర్లు | ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

# క్రిమినల్ సైకాలజిస్ట్ అవ్వాల్సిన భామ..

## ఇప్పుడు ఇండస్ట్రీని ఏలేస్తుంది..

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కెరీర్ బిగినింగ్ లో ఏదో ఒక వృత్తిని ఎంచుకున్నారు. కొందరు ఏదో కావాలనుకొని కలలు కానీ ఊహించని విధంగా సినిమాల్లోకి వచ్చారు. ముఖ్యంగా హీరోయిన్స్.. చాలా మంది డాక్టర్స్ అవ్వాల్సిన వారు సినిమాల్లో హీరోయిన్స్‌గా రాణిస్తున్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా అదే కోవకు చెందిది. క్రిమినల్ సైకాలజిస్ట్ అవ్వలుకున్న ఓ భామ ఇప్పుడు ఇండస్ట్రీని ఏలుతుంది. హీరోయిన్‌గా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న ఆమె హీరోలకు సమానంగా రెమ్యునరేషన్ కూడా అందుకుంటుంది. ఆమె ఎవరో కాదు స్టార్ హీరోయిన్ త్రిష. ఈ అందాల భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా రాణిస్తుంది త్రిష. కాగా ఈ బ్యూటీ సినిమాల్లోకి రాక ముందు క్రిమినల్ సైకాలజిస్ట్ అవ్వాలనుకుందట. త్రిష చెన్నైలోని ఫేమస్ ఎత్తిరాజ్ ఉమెన్స్ కాలేజీలో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసింది. అయితే మొదట్లో ఆమెకు సినిమా గ్లామర్ ప్రపంచం మీద ఏమాత్రం ఆసక్తి ఉండేది కాదు. ఈ క్రమంలోనే ఆమె క్రిమినల్ సైకాలజిస్ట్ అవ్వాలనుకుందట. కానీ ఊహించని విధంగా ఆమె సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదట్లో చిన్న చిన్న పాత్రలు చేసిన త్రిష ఆతర్వాత హీరోయిన్‌గా మారి మెప్పించింది. మెల్లగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు అందుకొని ఇప్పుడు టాప్ హీరోయిన్‌గా ఇండస్ట్రీలో దూసుకుపోతుంది త్రిష.



# ఆ సినిమా పైనే ఆశలు పెట్టుకున్న వైష్ణవి..

## హిట్ పడితేనే..

సోషల్ మీడియా ద్వారా క్రేజ్ తెచ్చుకున్న భామల్లో వైష్ణవి చైతన్య ఒకరు. ఈ చిన్నది సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాదు ఈ అమ్మడు పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించి ఆకట్టుకుంది. హీరోయిన్ రేంజ్ అందంతో ఈ కుర్రది కుర్రాళ్ల గుండెల్లో బాణాలు గుచ్చింది. సోషల్ మీడియా ద్వారా క్రేజ్ తెచ్చుకున్న భామల్లో వైష్ణవి చైతన్య ఒకరు. ఈ చిన్నది సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాదు ఈ అమ్మడు పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించి ఆకట్టుకుంది. హీరోయిన్ రేంజ్ అందంతో ఈ కుర్రది కుర్రాళ్ల గుండెల్లో బాణాలు గుచ్చింది. కెరీర్ బిగినింగ్ లో పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసి మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత హీరోయిన్‌గా మారి సినిమాలు చేస్తుంది. బేబీ సినిమాతో హీరోయిన్‌గా మారింది వైష్ణవి. సాయి రాజేష్ దర్శకత్వంలో, ఆనంద్ దేవరకొండ నటించిన బేబీ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. చిన్న సినిమాగా వచ్చిన ఈ మూవీ.. ఎవ్వరూ ఊహించని విధంగా సినిమా హిట్ అవ్వడంతో పాటు నటీనటులు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. బేబీ సినిమా తర్వాత లవ్ మీ అనే సినిమా చేసింది. ఈ సినిమాడిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఎపిక్ అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా తప్ప వైష్ణవి చేతిలో మరో సినిమాలేదు. దాంతో ఈ సినిమా పై భారీ ఆశలు పెట్టుంది ఈ అమ్మడు. ఎపిక్ సినిమా హిట్ అయితే ఈ చిన్నదానికి అవకాశాలు క్యూ కడతాయి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రెగ్యులర్ గా ఫోటోలు పంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫొటోలతో పాటు ట్రెడిషనల్ ఫోటోలను కూడా పంచుకుంటుంది ఈ కుర్ర భామ.



# డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీదే తొలి విజయం





ఎం.చిన్నస్వామి స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ విజేతగా నిలిచింది. తొలుత టాస్ గెలిచిన ఆర్సీబీ బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 201 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 15.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది.

**రాణించిన కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్..**

ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లీ (69లి; 38 బంతుల్లో, 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), దేవ్‌దత్ పడిక్కల్ (61, 26 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) రాణించారు. రజత్ పటీదార్ (31; 12 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు ఫర్వాలేదనిపించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో డేవిడ్ పేన్ 2, జయదేవ్ ఉనద్కత్, హర్ష్ దుబె తలో వికెట్ తీసుకున్నారు.

**ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీ వృథా..**

అంతకు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ 38 బంతుల్లో 80 పరుగులతో రాణించాడు. హైదరాబాద్‌కు కెప్టెన్‌గా ఆడిన మొదటి మ్యాచ్‌లోనే హాఫ్‌సెంచరీ నమోదు చేశాడు. అయితే అతడి హాఫ్ సెంచరీ వృథా అయింది. హెన్రిచ్ క్లాసెన్ ఫర్వాలేదనిపించాడు. చివర్లో అనికేత్ వర్మ తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లో 43 పరుగులకు ఔటయ్యాడు. హైదరాబాద్ స్కోర్ 200 మార్క్ దాటడంలో తనవంతు పాత్ర పోషించాడు. ఆర్సీబీ బౌలర్లలో జాకబ్ డఫీ, రొమారియో షెఫర్డ్ 3, భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ తలో వికెట్ తీసుకున్నారు.

**కోహ్లీ క్లాస్, పడిక్కల్ మాస్ ఇన్నింగ్స్.. తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్‌కు షాక్**

డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఐపీఎల్ 19వ సీజన్‌ను విజయంతో ప్రారంభించింది. శనివారం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్ఆర్‌హెచ్ 201 పరుగులు చేసింది. ఆర్‌సిబి కేవలం 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ఈ రసవత్తర పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 201 పరుగుల భారీ స్కోరు సాధించినప్పటికీ, ఆర్సీబీ బ్యాటర్ల ధాటికి అది సరిపోలేదు. ముఖ్యంగా ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన దేవదత్ పడిక్కల్ మ్యాచ్ గమనాన్ని పూర్తిగా మార్చేశాడు. సన్‌రైజర్స్ నిర్దేశించిన 202 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ కేవలం 15.4 ఓవర్లలోనే ఛేదించింది. విరాట్ కోహ్లీ (69) తనదైన శైలిలో అద్భుతమైన అర్ధ సెంచరీతో ఇన్నింగ్స్‌ను నడిపించగా, దేవదత్ పడిక్కల్ కేవలం 26 బంతుల్లోనే 61 పరుగులు సాధించి స్టేడియాన్ని హోరెత్తించాడు. ఇషాన్ కిషన్ (80) పోరాటం వృథా కాగా, ఆర్సీబీ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. బౌలింగ్ విభాగంలో ఆర్సీబీ తరపున అరంగేట్రం చేసిన జేకబ్ డఫీ అద్భుత ప్రదర్శన చేశాడు. కీలక సమయంలో 3 వికెట్లు తీసి హైదరాబాద్ భారీ స్కోరుకు బ్రేకులు వేశాడు. రోమారియో షెఫర్డ్ కూడా 3 వికెట్లతో రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో డేవిడ్ పేన్ రెండు వికెట్లు తీసినప్పటికీ, పరుగులను నియంత్రించడంలో విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో కీలక మలుపు దేవదత్ పడిక్కల్ ఎంట్రీ. ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన పడిక్కల్, వచ్చిన మొదటి బంతి నుంచే విరుచుకుపడ్డాడు. కోహ్లీతో కలిసి రెండో వికెట్‌కు వేగంగా పరుగులు జోడించి, సన్‌రైజర్స్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. ఈ జోడీ నెలకొల్పిన భాగస్వామ్యం మ్యాచ్‌ను ఆర్సీబీ వైపు తిప్పేసింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చి కేవలం 26 బంతుల్లోనే 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 61 పరుగులు చేసిన అతని ఇన్నింగ్స్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. కష్టతరమైన ఛేజింగ్‌ను సులభతరం చేయడంలో పడిక్కల్ కీలక పాత్ర పోషించాడు. తొలి మ్యాచ్‌లోనే గెలుపుతో బోణీ కొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఆర్సీబీ, అదే జోరును కొనసాగిస్తూ తమ అభిమానులకు మంచి ఆరంభాన్ని ఇచ్చింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com